గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 248, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 18 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ

రాహుల్ గాంధీ రాజీనామాతో కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక

వయనాడ్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

వయనాడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా 48 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నిక



2

## దేశంలోనే తొలి బుల్లెట్ రైలు తెస్తాం

- తయారీకి రూ.867 కోట్ల పెట్టుబడులు

- 2026లో డెలివరీ : బీఈఎంఎల్ వెల్లడి

ప్రతీ రైలులో ఎనిమిది కోచ్లు

భారత్లో తొలి బుల్లెట్ రైలును తాము తయారు చేయనున్నట్టు ప్రభుత్వ రంగ సంస్థ బీఈఎంఎల్ వెల్లడి



2

## ఉచిత పథకాలపై వైఖరేమిటి?

కేంద్రం, ఈసీలకు సుప్రీం నోటీసులు

ఉచిత పథకాలను నియంత్రించాలని కోరుతూ దాఖలైన మరో వ్యాజ్యాన్ని స్వీకరించిన ధర్మాసనం ఈ నోటీసులు





## ఆన్‌లైన్ బుకింగ్ లేకున్నా శబరిమల దర్శనం

### కేరళ ప్రభుత్వం ప్రకటన

తిరువనంతపురం: కేరళలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలకు వచ్చే భక్తుల దర్శనంపై విధించిన ఆంక్షల విషయంలో పినరయి విజయన్ సర్కారు యూటర్న్ తీసుకుంది. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోని భక్తులు సైతం శబరిమల అయ్యప్పను సాఫీగా దర్శనం చేసుకోవచ్చునని మంగళవారం ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న భక్తులకు మాత్రమే దర్శనం కల్పిస్తామంటూ ఇంతకుముందు విజయన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై భక్తుల నుంచి పెద్దయెత్తున నిరసన వ్యక్తం అయ్యింది. దీంతో సీఎం విజయన్ మంగళవారం దీనిపై అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న భక్తులతో పాటు, రిజిస్ట్రేషన్ లేకుండా నేరుగా వచ్చిన భక్తులకు కూడా దర్శనం కల్పిస్తామని తెలిపారు. వర్చువల్ బుకింగ్‌ను విపక్షాలు, భక్తులు విమర్శి ంచడంతో సర్కార్ దిగివచ్చింది.

# సమిష్టి కృషితోనే సైబర్ నేరాలకు చెక్

- డిజిటల్ టెక్నాలజీల వినియోగానికి సంబంధించి అంతర్జాతీయ కట్టుబాట్లు ఉండాలి
- 'డిజిటల్ టెక్నాలజీలు, యాప్స్‌కు ఎలాంటి భౌతిక సరిహద్దులు లేవు
- 'ఏఐ'కీ నైతిక ప్రమాణాలు ఉండాలి
- ప్రధాని నరేంద్ర మోదీ



వివరాలు 2లో..

న్యూఢిల్లీ: డిజిటల్ టెక్నాలజీల వినియోగానికి సంబంధించి అంతర్జాతీయ కట్టుబాట్లు ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రారంభమైన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ), ఐటీయూ డబ్ల్యూటీఎస్ఏ, 2024 సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ సూచన చేశారు. 'డిజిటల్ టెక్నాలజీలు, యాప్స్‌కు ఎలాంటి భౌతిక సరిహద్దులు లేవు. దీంతో ప్రస్తుతం ఏ ఒక్క దేశమూ ఒంటరిగా తన పౌరులను సైబర్ నేరాల నుంచి రక్షించుకునే స్థితి లేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ టెక్నాలజీలతో చేయదగ్గ, చేయకూడని పనులు, వ్యవహారాలకు సంబంధించి అంతర్జాతీయ కట్టుబాట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకోసం అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి' అని ప్రధాని అన్నారు. ఏఐ వంటి డిజిటల్ టెక్నాలజీల కట్టుబాట్ల విషయంలో వివిధ దేశాల వైవిధ్యం, అవసరాలను దృష్టిలో ఉంచుకుని నైతిక ప్రమాణాలు రూపొందించుకోవాల్సిన అవసరం కూడా ఉందని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు.

### మన డేటా మన దగ్గరే ఉండాలి

భారత వినియోగదారులకు సంబంధించిన డేటాను మన దేశంలోనే స్టోర్ చేయాలని రిలయన్స్ జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ కోరారు. ఇందుకోసం కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) టెక్నాలజీల సాయంతో డేటా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు విద్యుత్ వంటి విషయాల్లో ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. ఏఐ అన్ని రంగాల స్వరూపాలను మార్చి వేసే ఒక విప్లవాత్మక టెక్నాలజీ అని అంబానీ అన్నారు.

రూ.1,099కే జియో కొత్త 4జీ ఫోన్లు

### అసెంబ్లీ ఎన్నికలకు పరిశీలకులుగా

## నియమించిన కాంగ్రెస్

ఝార్ఖండ్‌కు భట్టి, మహారాష్ట్రకు ఉత్తమ్, సీతక్క

న్యూఢిల్లీ: మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణ మంత్రులను పార్టీ తరపున సీనియర్ పరిశీలకులుగా కాంగ్రెస్ నియమించింది. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. భట్టితోపాటు తారిఖ్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరి తదితర సీనియర్ నేతలకు ఝార?ండ్ బాధ్యతలు అప్పగించారు. మరోపక్క, మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు మొత్తం 11 మందిని సీనియర్ పరిశీలకులుగా నియమించారు. ఇందులో తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు చోటు దక్కింది. మరాఠ్వాడా ప్రాంతానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉత్తర మహారాష్ట్ర ప్రాంతానికి సీతక్క సీనియర్ పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జారీ చేశారు.



2లో

### మహారాష్ట్రలో

## హోరాహోరీ


- మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు
- లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్
- అధికారాన్ని నిలుపుకోవాలనే పట్టుదలతో మహాయుతి
- లోక్‌సభ ఫలితాల ఉత్సాహంతో మహా వికాస్ అఘాడీ
- శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్)కి జీవన్మరణ పోరు

# రియల్ ఎస్టేట్ ఢమాల్!

## - తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ ఢమాల్!

### - ఏపీలో తలకిందులైన అంచనాలు

### - ధరలు కొనుగోళ్లు జరగక....




అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ దారుణంగా దెబ్బతినింది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోనూ రియల్ వ్యాపారం చతికలపడిపోయింది. అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసే వారు లేరు. అలాగే ఇళ్ల స్థలాలను కూడా కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. అయితే దీనికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. సహజంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ ఎప్పుడూ పెరగడమే కాని, తగ్గడం అనేది ఉండదు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం విపరీతంగా జరుగుతుందని భావించారు. కానీ రెండు రాష్ట్రాల్లో పెద్దగా లావాదేవీలు జరగడకపోవడం దీనికి అద్దం పడుతుంది.



వివరాలు 2లో..

హైడ్రా దెబ్బకు...

ముఖ్యంగా తెలంగాణలోని హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం కూల్చేవేతలేనని చెప్పాలి. హైడ్రా సంస్థ ఏర్పాటుతో కాల్వలు, చెరువులు, నాలాలపై నిర్మాణాలను హైడ్రా తొలగిస్తుండటంతో ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అన్నీ సక్రమంగానే ఉన్నప్పటకీ ఎక్కడో ఒక అనుమానం. తాము కొనుగోలు చేసిన స్థలమైనా, విల్లా అయినా, అపార్ట్‌మెంట్ అయినా ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్ పరిధిలో ఉంటుందేమోనన్న భయంతో కొనుగోళ్లు నిలిచిపోయాయంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా చాలా తక్కువగా జరుగుతున్నాయి. మామూలుగా అయితే హైదరాబాద్‌లో ఎలాంటి అవాంతరాలు వచ్చినా భూముల కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం


### రూ.2 లక్షల పెట్టుబడికి రూ.కోటి ఆఫర్

# రంగంలోకి సిండికేట్లు



వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో మద్యం షాపుల లాటరీలో కొందరికి లక్కు బాగా కలిసొస్తుంది. లక్కీ డ్రాలో మద్యం షాపులు దక్కిన వారికి సిండికేట్లు భారీ ఆఫర్లు ఇస్తున్నారు. నిన్న నిర్వహించిన మద్యం షాపుల లాటరీలో పలువురు సామాన్యులు షాపులు దక్కించుకున్నారు. ఇప్పుడు సిండికేట్లు వీరిపై కన్నేశారు. సామాన్యులు మద్యం షాపు నిర్వహణ, ఇతర ఖర్చులకు దాదాపుగా రూ.40 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంది.



2లో

### మరో 80 వేల ఏళ్ల

## వరకు చూడలేం!

- ఆకాశంలో అరుదైన ఖగోళ అద్భుతం..
- జనవరి 2023లో గుర్తించిన సీ/2023 ఏ3 అనే తోకచుక్క ప్రస్తుతం భారత్ నుంచి కనిపిస్తోంది
- దేశవ్యాప్తంగా ఔత్సాహికులు దీనిని సాధారణ కళ్లతో వీక్షించవచ్చునని, మసకబారిన బంతిలా కనిపిస్తుంది
- గత దశాబ్దకాలంలో ఇదే అత్యంత ప్రకాశవంతమైన తోకచుక్క


# దడ పుట్టిస్తున్న రైలు ప్రమాదాలు

అయినా నియంత్రణకు చర్యలు శూన్యం

ఒకసారి జరిగితే పొరబాటు. అదే పొరబాటు రెండోసారి జరిగితే దాన్ని నిర్లక్ష్యం అనక ఇంకేమంటారు?

చెన్నై సమీపంలోని కవరైప్పెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో మైసూరు- దర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

ఈ దుర్ఘటనలో 290 మంది మృతి



2లో

ఢిల్లీ: ఒకసారి జరిగితే పొరబాటు. అదే పొరబాటు రెండోసారి జరిగితే దాన్ని నిర్లక్ష్యం అనక ఇంకేమంటారు? ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా రికార్డులకు ఎక్కిన భారతీయ రైల్వే శాఖ ఒకదాని వెనుక ఒకటిగా చేస్తున్న తప్పిదాలు ప్రయాణికుల పాలిట ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. చెన్నై సమీపంలోని కవరైప్పెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో మైసూరు- దర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైన తీరును గమనిస్తే, రైల్వే శాఖ నిర్లక్ష్యం పతాకస్థాయికి చేరిందని అనిపించక మానదు. ఎక్స్‌ప్రెస్ రైలుకు గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పటికీ లూప్ లైనులోకి వెళ్లి, అక్కడ ఆగి ఉన్న గూడ్సు రైలును వెనుకనుంచి

# వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ

ఢిల్లీ: రాహుల్ గాంధీ రాజీనామాతో కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీ బరిలోకి దిగబోతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. కాగా, గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండుచోట్ల పోటీ చేశారు. కేరళ లోని వయనాడ్, ఉత్తర్ ప్రదేశ్ లోని రాయబరేలీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి.. రెండు చోట్లా గెలిచారు. దీంతో వయనాడ్‌కు రాజీనామా చేశారు. తాజాగా.. వయనాడ్ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. నవంబర్ 13న ఉప ఎన్నిక జరుగనుంది. వయనాడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా 48 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నిక జరుగనుంది. వీటన్నింటికి అక్టోబర్ 18న నోటిఫికేషన్, నవంబర్ 13న ఉప ఎన్నిక, నవంబర్ 23న ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా, తొలిసారి ప్రియాంక గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తుండటం విశేషం.

# దేశంలోనే తొలి బుల్లెట్ రైలు తెస్తాం

న్యూఢిల్లీ : భారత్లో తొలి బుల్లెట్ రైలును తాము తయారు చేయనున్నట్టు ప్రభుత్వ రంగ సంస్థ బీఈఎంఎల్ వెల్లడించింది. ఇందుకోసం రూ.866.87 కోట్లు వ్యయం చేయనున్నామని తెలిపింది. తొలుత రెండు హైస్పీడ్ ట్రయిన్ సెట్ల రూపకల్పన, తయారీ, ప్రారంభం కోసం కాంట్రాక్ట్ను పొంది నట్టు ఆ సంస్థ స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపింది. ఆ వివరాలు.. ప్రతీ రైలులో ఎనిమిది కోచ్లు ఉంటాయి. వీటిని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) చెన్నైలోని ఇండియన్ రైల్వేస్ తయారీ యూనిట్కు అందించనుంది. ప్రతీ కోచ్ తయారీకి రూ.27.86 కోట్ల వ్యయం అవుతుంది. ఈ మొత్తం కాంట్రాక్ట్ విలువలో డిజైన్ ధర, వన్టైమ్ డెవలప్మెంట్ ఖర్చు, నాన్ రికరింగ్ ఛార్జీలు, జిగ్ల కోసం ఏకకాల ఖర్చు, ఫిక్చర్లు, టూలింగ్, టెస్టింగ్ సదుపాయాలు ఉంటాయి. అహ్మదాబాద్-ముంబయి మధ్య నిర్మిస్తోన్న లైన్లో బుల్లెట్ రైళ్లను నడపడానికి రైల్వే బోర్డు ఇంతకుముందు జపాన్ టెక్నాలజీపై ఆధారపడింది. కానీ జపాన్తో చర్చలు ఇంకా తుదిదశకు చేరుకోనందున ఈ మార్గం కోసం భారత్ ఇప్పుడు దేశీయంగా అభివృద్ధి చేసిన రైళ్లను ఎంచుకోవడానికి వీలుంది. రూ.46 కోట్ల జపాన్ అంచనాల కంటే బీఈఎంఎల్ తక్కువ ఖర్చులో కోచ్లను తయారు చేయనుంది. అదే విధంగా ఆయా మౌలిక వసతులను భవిష్యత్ హైస్పీడ్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించుకోవడానికి వీలుందని బీఈఎంఎల్ తెలిపింది.

'ఈ ప్రాజెక్ట్ భారత హైస్పీడ్ రైలు ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలువనుంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయా ణించేలా డిజైన్ చేయనున్నాము.' అని బీఈఎంఎల్ తెలిపింది. గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ముంబయి- అహ్మదాబాద్ రూట్ను షింకన్సెన్ ఇ5 సిరీస్ బుల్లెట్ ట్రయిన్ను అందుబాటులోకి తేవాలని కేంద్రం భావించింది. కాగా.. ప్రపంచ వ్యాప్తంగా ఫ్రెంచ్, జపనీస్ షంకన్సెన్ ట్రయిన్లు గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయి. బుల్లెట్ ట్రయిన్ల తయారీ కోసం బీఈఎంఎల్ తన బెంగళూరూ రైల్ కోచ్ కాంప్లెక్స్ను ఉపయోగించే అవకాశాలున్నాయి. 2026 ముగింపు నాటికల్లా పూర్తి ఏసీతో కూర్చుని ప్రయాణించేలా కోచ్లను డెలివరీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక సౌకర్యాలు, ఎంటర్టైన్మెంట్ పరికరాలతో వీటిని డిజైన్ చేయనుంది.

# ఉచిత పథకాలపై వైఖరేమిటి?

న్యూఢిల్లీ: ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపై వైఖరేమిటో చెప్పాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు పంపించింది. ఉచిత పథకాలను నియంత్రించాలని కోరుతూ దాఖలైన మరో వ్యాజ్యాన్ని స్వీకరించిన ధర్మాసనం ఈ నోటీసులు ఇచ్చింది. బెంగళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర ఈ పిటిషన్ వేశారు. ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోందని, అందువల్ల ఇలాంటి హామీలను నియంత్రించేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఎన్నికల హామీల అమలును పర్యవేక్షించడానికి ఎలాంటి వ్యవస్థ లేని విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం..సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు పంపించింది. ఇదే విషయమై ఇప్పటికే దాఖలైన వ్యాజ్యాలతో దీనిని జత చేసింది. ఉచిత పథకాలపై పూర్తిగా నిషేధం విధించాలని కోరుతూ ఇదివరకే బీజేపీ నాయకుడు అశ్విన్ కుమార్ ఉపాధ్యాయ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

# మరో 80 వేల ఏళ్ల వరకు చూడలేం!

ఢిల్లీ: అద్భుత ఖగోళ దృశ్యాలను వీక్షించేందుకు ఆసక్తిని కనబరిచే భారత ఔత్సాహికులకు గుడ్‌న్యూస్. మరో అరుదైన ఖగోళ దృశ్యం వినీలాకాశంలో కనువిందు చేస్తోంది. జనవరి 2023లో గుర్తించిన సీ/2023 ఏ3 అనే తోకచుక్క ప్రస్తుతం భారత్ నుంచి కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా ఔత్సాహికులు దీనిని సాధారణ కళ్లతో వీక్షించవచ్చునని, మసకబారిన బంతిలా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే టెలిస్కోప్‌తో చూస్తే మరింత స్పష్టంగా కనిపిస్తుందని సూచించారు. సీ/2023 ఏ3 తోకచుక్క సెప్టెంబరు 28, 2024న సూర్యుడికి దగ్గరగా చేరింది. ఆ రోజు నుంచి సూర్యుడికి దూరంగా కదలడం ప్రారంభించింది. అందుకే ప్రస్తుతం భూమి నుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ తోకచుక్క అరుదైన ఖగోళ ఘట్టమని, మరో 80,000 సంవత్సరాల వరకు ఇది కనిపించదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత దశాబ్దకాలంలో ఇదే అత్యంత ప్రకాశవంతమైన తోకచుక్క అని పేర్కొన్నారు. భారతదేశం అంతటా ఈ తోకచుక్క కనిపిస్తోంది. అక్టోబర్ 14-24 మధ్య ఇది మరింత ఎక్కువ స్పష్టంగా కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు సూర్యోదయానికి ముందు తెల్లవారుజాము సమయం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచించారు. ఇక అక్టోబర్ 12 నుంచి ఈ తోకచుక్క సూర్యాస్తమయం తర్వాత పశ్చిమ దిశలో కూడా కనిపిస్తోందని చెప్పారు. ఈ తోకచుక్కకు సంబంధించి ఖగోళ ఫోటోగ్రాఫర్లు, ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్తలు తీసిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల నుంచి కొందరు ఈ ఫొటోలు తీశారు. ఈ చిత్రాలలోని తోకచుక్క పొడవాటి తోకతో మెరుస్తూ కనిపిస్తోంది. అయితే భారతదేశంలో ప్రస్తుతం ఆకాశం స్పష్టంగా ఉన్న లడఖ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి తోకచుక్క స్పష్టంగా కనిపిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## వచ్చే క్యాబినెట్ సమావేశం లోపు ఇసుక సమస్య పరిష్కారం కావాలి: సీఎం చంద్రబాబు

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం జరిగింది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక అంశంలో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలపై చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. ఉచిత ఇసుక విధానం, మద్యం అమ్మకాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఉచితంగానే ఇసుక పంపిణీ చేస్తోందని, అయినప్పటికీ ఇసుక పొందడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇసుక విషయంలో రవాణా ఛార్జీలు మినహా మరే ఇతర రుసుములు ఉండకూడదని స్పష్టం చేశారు. వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు ఇసుక సమస్య పరిష్కారం కావాలని పేర్కొన్నారు. కొందరు దళారుల వల్ల ప్రజలకు ఇసుక భారంగా మారుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఉచిత ఇసుక విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని మంత్రివర్గానికి స్పష్టం చేశారు.

# మహారాష్ట్రలో హోరాహోరీ

ముంబై : మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ ఇది. మహారాష్ట్రలో ఈసారి నేరుగా అధికారాన్ని దక్కించుకొని ప్రజా మద్దతు తమకే ఉందని నిరూపించుకునేందుకు బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయుతి ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు పార్టీల్లో చీలకలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందాలని కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ పట్టుదలగా ఉంది.

### మహాయుతి బలాబలాలు

కేంద్రంలో అధికారంలో ఉండటం, బీజేపీ నేతృత్వంలో మూడు పార్టీల మధ్య సమన్వయం ఉండటంతో పకడ్బందీగా ఎన్నికలకు సిద్ధం. ఇటీవల ప్రారంభించిన కొత్త పథకాలు, కేంద్రం భారీగా కేటాయిస్తున్న నిధులు, చేపట్టిన కొత్త ప్రాజెక్టులు ఓట్లు కురిపిస్తాయని మహాయుతి ఆశలు పెట్టుకున్నది. హర్యానాలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఇటీవల సాధించిన విజయం కూటమిలో జోష్ నింపింది. ఇక్కడా హర్యానా ఫలితాలను పునరావృతం చేయాలని ప్రయత్నిస్తున్నది. మరాఠాల కోటా ఉద్యమం, శివాజీ భారీ విగ్రహం కూలడంతో ప్రజల మనోభావాలు దెబ్బతినడం వంటి పరిణామాలు వ్యతిరేకంగా మారాయి.

### మహావికాస్ అఘాడీ బలాబలాలు

శివసేన, ఎన్సీపీలో చీలికలపై మహారాష్ట్ర ప్రజల్లో సానుభూతి ఉంది. ముఖ్యంగా ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌పై ప్రజలు సానుభూతిని కనబరుస్తున్నారని కూటమి అంచనా వేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 48 స్థానాల్లో ఏకంగా 30 స్థానాలను గెలుచుకోవడం కూటమిలో ఉత్సాహాన్ని నింపింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ ఫలితాలను రిపీట్ చేయాలని పట్టుదలగా ఉంది. సానుభూతి మినహా ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు ఇతర బలమైన అంశాలు ఏమీ చూపించలేకపోవడం కూటమికి మైనస్‌గా మారే అవకాశం ఉంది. అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరు అవుతారనే స్పష్టత లేకపోవడం నష్టం కలిగించొచ్చు.

## ప్రధాని మోదీకి ఇచ్చిన హామీ నెరవేర్చారు సరే.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మాటేంటి?: వైఎస్ షర్మిల

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై మరోసారి విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ హామీల విషయమై ప్రభుత్వాన్ని నిలదీశారు. 22 లోక్‌సభ సీట్లకు గాను 21 సీట్లు గెలిచి ప్రధాని మోదీకి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా షర్మిల కౌంటర్ వేశారు. ప్రధాని మోదీ హామీ నెరవేర్చామన్న మీరు ఏపీ ప్రజలకు నెరవేర్చని హామీల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఆమె ప్రశ్నించారు. ఫ్రాంక్లీ స్పీకింగ్ టీవీ షోలో మిమ్మల్ని చూడడం చాలా బాగుందని, కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు మీరు ఇచ్చిన హామీలపై మీ ఉద్దేశం ఏంటో స్పష్టంగా చెప్పాలని అడిగారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 4 నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ మీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరలేదని షర్మిల దుయ్యబట్టారు. ఇక సీఎం చంద్రబాబు ప్రతివారం దేశ రాజధాని ఢిల్లీకి పరుగులు పెడుతున్నప్పటికీ ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రధాని ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లకు దిక్కులేకుండా పోయిందన్నారు. వాటి పురోగతి పనులపై మంత్రి లోకేశ్ స్పష్టంగా మాట్లాడితే బాగుంటుందని షర్మిల అన్నారు.

# రియల్ ఎస్టేట్ ఢమాల్!




మొదటి పేజి తరువాయి

కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం జరుగుతుంటాయి. రిజిస్ట్రేషన్ ద్వారా సర్కార్ ఖజానాకు పెద్ద యెత్తున ఆదాయం కూడా లభిస్తుంది.

ఖాళీగా అనేక ఫ్లాట్లు...

కానీ గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రియల్ వ్యాపారం మందగించిందని వ్యాపారులు చెబుతున్నారు. హైదరాబాద్ లో నిర్మించిన అనేక అపార్ట్‌మెంట్లు కొనేవారు లేక ఖాళీగా ఉన్నాయి. తక్కువ ధరకు ఇస్తామన్నా కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో తాము వడ్డీకి అప్పులు తెచ్చి అపార్ట్‌మెంట్లు నిర్మించామని, ఇప్పుడు కొనుగోలు చేసే వారు లేక పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లితుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నప్పటికీ ప్రజలు కొనుగోలుకు మొగ్గు చూపడం లేదు. కొంత కాలం ఆగిన తర్వాత కొనుగోలు చేయవచ్చన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. అలాగే అనేక ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు కూడా ఉన్నాయి. వాటిని కొనుగోలు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. ఒకటి ఖరీదు ఎక్కువగా ఉండటం, మరొకటి హైడ్రాతో పాటు తెలియని భయం వెంటాడటమే.

ధరలు పెంచేయడంతో...

ఆంధ్రప్రదేశ్ లోని రాజధాని అమరావతిలోనూ సేమ్ సిట్యుయేషన్ నెలకొని ఉంది. కొత్తగా ఏర్పాటయిన చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నా ఇక్కడ కొనేవారు లేరు. దీనికి ప్రధాన కారణం అమరావతి చుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలు ఎకరా ఉన్న భూమిని ఇప్పుడు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు ధర పలుకుతుండటంతో కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. దీంతో పాటు మరొక అనుమానం కూడా కొనుగోలుదారులను పట్టిపీడిస్తుంది. ఈ ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వస్తే మన పరిస్థితి ఏంటన్న ఆలోచన కూడా వెనక్కు లాగుతుంది. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రతిపాదన చేయడంతోనే గతంలో ఐదేళ్లు అమరావతిలో భూముల ధరలు పడిపోయాయి. అప్పటి నుంచి కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న మీడియాలో హైప్ కనిపిస్తుందని కానీ, వాస్తవానికి కొనుగోళ్లు జరగడం లేదు.

ధరలు కొనుగోళ్లు జరగక....

మరొక కారణం ఇంకా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం. భవన నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతినింది. ఇసుక కొరత కూడా ఒక కారణమని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. దీంతో పాటు భూములపై కొందరి నియంత్రణ ఉండటంతో కూడా కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగం దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం విశ్వాసం లేకపోవడమే. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారడం వల్ల కూడా ఆ దెబ్బ రియల్ ఎస్టేట్ పై పడింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భూములు, అపార్ట్‌మెంట్లు కొనేవారు తక్కువయ్యారు. ఒకరు అరా మాత్రం కొద్దిగారేటు తక్కువగా వస్తే కొనుగోలు చేస్తున్నారు. మరి ఎంత కాలం ఈ పరిస్థితి ఉంటుందో చెప్పలేమని, అప్పటి వరకూ తాము ఈగలు తోలుకోవడమేనంటూ రియల్ వ్యాపారులు వాపోతున్నారు. ఇలా రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారినా రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రం దారుణంగా పడిపోయిందన్న లెక్కలు వినపడుతున్నాయి.

# సమిష్టి కృషితోనే సైబర్ నేరాలకు చెక్



రూ.1,099కే జియో కొత్త 4జీ ఫోన్లు

ఈ సదస్సు సందర్భంగా రిలయన్స్ జియో కొత్త 4జీ ఫోన్లను ఆవిష్కరించింది. జియో భారత్ వీ3, జియో భారత్ వీ4 పేరుతో విడుదల చేసిన ఈ 4జీ ఫోన్ల ధర రూ.1,099 మాత్రమే. రూ.123 నెలవారీ రీచార్జ్‌తో ఈ ఫోన్ల ద్వారా అపరిమిత వాయిస్ కాల్స్, 14 జీబీ డేటా లభిస్తుంది.

వొడాఫోన్ ఐడియాను గట్టెక్కిస్తాం

వొడాఫోన్ ఐడియా కంపెనీని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కిస్తామని ఐఎంసీ సదస్సులో పాల్గొన్న ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా అన్నారు. ఇప్పుడిప్పుడే కంపెనీ ఆర్థిక కష్టాల నుంచి బయటపడి కొత్త పెట్టుబడులతో ముందుకు వెళుతోందన్నారు.

స్పెక్ట్రం వేలమే కరెక్ట్

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా టెలికాం సేవలు అందించే కంపెనీలు కూడా స్పెక్ట్రంను వేలం ద్వారానే పొందాలని ఆకాశ్ అంబానీ, ఎయిర్‌టెల్ చీఫ్ సునీల్ మిట్టల్ స్పష్టం చేశారు. అలాగే ఈ కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు వసూలు చేయాలన్నారు. అప్పుడే అన్ని కంపెనీలకు సమాన అవకాశాలు ఏర్పడతాయని మిట్టల్ తెలిపారు. అయితే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మాత్రం ఈ సూచనను తోసిపుచ్చారు. ట్రాయ్ సూచించిన విధంగా ఈ కంపెనీలకు స్పెక్ట్రంను ప్రత్యేక కేటాయింపుల ద్వారానే కేటాయించాలన్నారు. ఈ విషయంలో అంబానీ, మిట్టల్ సూచన అసాధారణంగా ఉందన్నారు. ఉపగ్రహాల ద్వారా మన దేశంలో టెలికాం సేవలు అందించేందుకు మస్క్ నాయకత్వంలోని 'స్టార్ లింక్' కంపెనీ కూడా దరఖాస్తు చేసింది.

# రూ.2 లక్షల పెట్టుబడికి రూ.కోటి ఆఫర్ రంగంలోకి సిండికేట్లు



దీంతో అంత స్థోమత లేనివారిపై సిండికేట్లు ఒత్తిడి తెలుస్తున్నారు. షాపు వదిలిస్తే రూ.కోటి నుంచి రూ.1.2 కోట్ల వరకు ముట్టచెబుతామని అంటున్నారు. దీంతో పాటు ప్రతి నెలా రూ.15 వేలు గుడ్ విల్ కింద ఇస్తామని హామీ ఇస్తున్నారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ ఆఫర్లకు షాపులు దక్కిన కొందరు సామాన్యులు ఆలోచనలో పడ్డారు. రూ.2 లక్షలతో మద్యం షాపునకు దరఖాస్తుకున్న వారికి ఇప్పుడు రూ.కోటి రాబడి వచ్చిందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మద్యం షాపులు దక్కిన సామాన్యులపై సిండికేట్లు కన్నేశారు. కొందరు ప్రత్యక్షంగా బెదిరింపులకు పాల్పడుతుంటే, మరికొందరు కిడ్నాప్ లకు సైతం వెనకాడడంలేదు. ఆఫర్లు ఇస్తూ షాపులు వదిలేయాలని ఒత్తిడి చేస్తున్నారు. కొందరు భారీగా డబ్బు ఆఫర్ చేస్తుంటే...మరికొందరు ఎంతో కొంత ఇస్తామంటున్నారు. కోట్లు కురిపించే లిక్కర్ వ్యాపారం అంటే ఆ మాత్రం ఉంటుందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. దరఖాస్తుల సమయంలోనే ఎమ్మెల్యేల తరఫున సిండికేట్లు భారీగా రంగంలోకి దిగారని ప్రచారం జరిగింది. సీఎం చంద్రబాబు హెచ్చరించినా...కొందరు ఎమ్మెల్యేలను తమ అనుచరులతో భారీగా దరఖాస్తులు చేయించారు. లక్కీ డ్రాలో లక్కు కలిసిరాకపోవడంతో... ఇప్పుడు మరో మార్గంలో షాపులు దక్కించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మద్యం షాపుల లాటరీలో లక్కు కలిసొచ్చిన వాళ్లు చిందులేస్తుంటే, షాపులు రానివారు నిరాశపడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో తమ బాధ చెప్పుకుంటున్నారు. ఓ ఔత్సాహికుడు ఎక్స్ చేసిన ట్వీట్ వైరల్ అవుతుంది. తాను, తన మిత్రులు ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం రూ.7.16 కోట్లతో దరఖాస్తు చేసుకున్నామని ట్వీట్ చేశారు. ఎన్ని లైసెన్సులు వచ్చాయనేదీ పక్కన పెడితే.. మొత్తం 358 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేశామన్నారు. లాటరీలో 10 మద్యం దుకాణాలు మాత్రమే వచ్చాయని చెప్పారు. డబ్బులు పోయినందుకు మాత్రం బాధ లేదని, రాష్ట్రాభివృద్ధి కోసం ఏడు కోట్లు విరాళం ఇచ్చామని గర్వంగా ఫీలయ్యామని ట్వీట్ చేశారు.

లిక్కర్ సిండికేట్లు రంగంలోకి దిగారు. లక్కీ డ్రాలో మద్యం దుకాణాలు దక్కించుకున్నవారిని సిండికెట్లు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యాపారం ఎలా చేస్తారో చూస్తామంటూ వార్నింగ్ ఇస్తుండడంతో లాటరీ విజేతలు భయాందోళనకు గురవుతున్నారు. లైసెన్స్ ఫీజు చెల్లిస్తే తర్వాత దౌర్జన్యంగా షాపు గుంజుకుంటే తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. మద్యం వ్యాపారంలో కచ్చితంగా వాటా ఇవ్వాలని, లేదంటే వ్యాపారం సాగనివ్వమని హెచ్చరిస్తున్నారు సిండికెట్లు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, కడప, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికే బెదిరింపుల సార్ట్ అయ్యాయని సమాచారం. దీంతో షాపులు దక్కించుకున్న వారికి ఆనందంలేకుండా పోయింది. లైసెన్సులు వచ్చినా ఫీజులు చెల్లించాలా? వద్దా? అనే డౌట్ లో పడ్డారు. ఈ విషయం సీఎం చంద్రబాబు వరకూ వెళ్లడంతో లైసెన్సులు దక్కించుకున్నవారిని ఇబ్బంది పెడితే ఎవరినీ ఉపేక్షించమని వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# దడ పుట్టిస్తున్న రైలు ప్రమాదాలు





ఢీకొట్టిందన్నది రైల్వే ఉన్నతాధికారుల కథనం. ఈ ప్రమాదంలో 12 కోచ్‌లు పట్టాలు తప్పగా రెండింటికి నిప్పంటుకుంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడం సంతోషించదగిన విషయం. పండగ పూట జరిగిన ఈ ప్రమాదం కారణంగా వేలాది ప్రయాణికులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక నానా అవస్థలూ పడ్డారు. అది అలా ఉంచితే, గత ఏడాది జూన్ నెలలో ఒడిశాలోని బాలసోర్ జిల్లా బాహానగా రైల్వే స్టేషన్ సమీపంలో సరిగ్గా ఇదే విధంగా ప్రమాదం జరిగింది. సిగ్నల్ ఉన్నప్పటికీ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్ ట్రాక్ నుంచి లూప్ లైన్‌లోకి మళ్లి, అక్కడ నిలిచిఉన్న గూడ్సు రైలును వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కొన్ని బోగీలు పక్కనున్న ట్రాక్ మీద పడటంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న యశ్వంత్‌పూర్- హౌరా ఎక్స్‌ప్రెస్ కూడా ప్రమాదానికి గురైం ది. ఈ దుర్ఘటనలో 290 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ శతాబ్దంలో జరిగిన అతి ఘోర ప్రమాదాలలో ఒకటిగా పరిగణిస్తున్న ఒడిశా రైలు ప్రమాదం నుంచి రైల్వే శాఖ పాఠాలు ఏమీ నేర్చుకోలేదనడానికి కవరైప్పెట్టై ప్రమాదమే తాజా ఉదాహరణ. భారతీయ రైల్వే వ్యవస్థ రానురాను పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా మారుతోందనడానికి ఉదాహరణలు కోకొల్లలు. ప్రతి రోజూ రెండున్నర కోట్లమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే భారతీయ రైళ్లలో ప్రయాణికులకే కాదు, వాటిని నడిపే లోకో పైలట్లకు సైతం కనీస సౌకర్యాలు మృగ్యమవుతున్నాయి. పని గంటల భారం, రైల్వే రెస్ట్ రూముల్లో సౌకర్యాల లేమి వంటి సమస్యలు వారి పనితీరుపై ప్రభావం చూపిస్తున్నాయి. లోకో పైలట్లపైనే కాదు, ఇతర సిబ్బందిపైనా పని భారం పెరుగుతోంది. ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న వేలాది పోస్టులను భర్తీ చేయకపోవడంతో సిబ్బందిపై పెనుభారం పడుతోంది. ఇక నాసిరకం సిగ్నలింగ్ వ్యవస్థ గురించి, అరకొరగా జరుగుతున్న ట్రాక్‌ల నిర్వహణ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. బ్రిటిష్ కాలంనాటి రైలు పట్టాలను పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నా, ఆ దిశగా చేపడుతున్న చర్యలు అంతంతమాత్రమే.

వాస్తవానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైలు ప్రమాదాల నివారణకు రకరకాల అధునాతన పద్ధతులను రైల్వే శాఖ రూపొందించుకున్నా, వాటి అమలులోనే నిర్లక్ష్య వైఖరి ద్యోతకమవుతోంది. పొగమంచులో లోకో పైలట్లకు నావిగేట్ చేసేందుకు సహకరించే జిపిఎస్ ఆధారిత ఫాగ్ పాస్ పరికరం, లోపభూయిష్టమైన పట్టాలను గుర్తించేందుకు ఆల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ విధానం, పాయింట్లు, సిగ్నళ్లను నియంత్రించేందుకు ఇంటర్ లాకింగ్ సిస్టమ్ వంటివన్నీ రైల్వే శాఖ అభివృద్ధి చేసినవే. వీటన్నింటిలోనూ ముఖ్యమైనది 'కవచ్'. 2011 12లో అమలులోకి వచ్చిన ట్రెయిన్ కొలీజన్ అవాయిడెన్స్ సిస్టమ్‌నే ఇప్పుడు కవచ్‌గా వ్యవహరిస్తున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పుడు రైలు ముందుకు వెళ్లకుండా ఉండటం, కవచ్ వ్యవస్థ కలిగి ఉన్న రెండు రైళ్లు ఢీకొనకుండా నివారించడం, అత్యవసర పరిస్థితుల్లో ఎస్ఓఎస్ మెస్సేజులు పంపించడం వంటివన్నీ పొందుపరచిన కవచ్‌ను.. రైలు ప్రమాదాల నివారణకు కచ్చితత్వంతో పనిచేసే వ్యవస్థగా చెప్పుకోవచ్చు.

కానీ, ఈ విధానాన్ని అమలు చేయడంలో రైల్వే శాఖ ఉదాసీన వైఖరే ప్రమాదాలు పెచ్చుమీరడానికి కారణమవుతోంది. మన దేశంలో రైలు మార్గాల పొడవు 68 వేల కిలోమీటర్లయితే, ఇప్పటివరకూ కవచ్ ఏర్పాటైన దూరం 1455 కిలోమీటర్లు మాత్రమే. మరో మూడువేల కిలోమీటర్ల రైలు మార్గంలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకునే రైల్వే మంత్రిత్వశాఖ ఇప్పటికైనా కళ్లు తెరవాలి. సౌకర్యాల లేమితో, తరచూ చోటు చేసుకుంటున్న ప్రమాదాలతో రైల్వే శాఖపై ప్రయాణికులలో పెరుగుతున్న అపనమ్మకానికి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపట్టడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

## బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయంలో భూసేకరణ రికార్డులు పరిశీలించిన జెసి ధాత్రి రెడ్డి...





పోలవరం (గౌతమ్ న్యూస్): ఏలూరు జిల్లా...బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయంలో భూసేకరణ రికార్డులు పరిశీలించిన జెసి ధాత్రి రెడ్డి... జీలుగుమిల్లీ నుండి పోలవరం వరకు నూతనంగా నిర్మించిన తలపెట్టిన NH 365 BB రోడ్డు విస్తరణలో భాగంగా పలు రికార్డులు పరిశీలన... 34 ఎకరాల వరకు జీరాయితీ భూములు పోతున్నాయి... ఏజెన్సీ చట్టాల ప్రకారం మిగతా భూముల వివరాలు సేకరణ... ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూసేకరణ చేస్తున్నాం... అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలిస్తాం... జేసి

## దిశ దినకర్మలకు హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీను తల్లి కీ " శే " లక్ష్మీ గారి దశ దిన ఖర్మకి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమని కోరం లక్ష్మి , ఈ సందర్భంగా ఆమె లక్ష్మీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ , ఏలూరి కోటేశ్వరరావు, రెడ్యానాయక్ , మోకాళ్ళ పోషాలు , ముచ్చ సుధాకర్, గడ్డం మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మినీ మరియు మెయిన్ అయినా 4,000 మంది అంగన్వాడీ టీచర్లకుగత ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వీరికి పూర్తి వేతనం చెల్లించే విధంగా ఆర్థిక శాఖ ట్రెజరీలో అప్డేట్ చేయాలని వీరికి హెల్పర్లను నియమించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆఫీసు ముందు ధర్నా చేసి సిడిపిఓ మంగతార కి వినతిపత్రం అందించడం జరిగినది తక్షణమే వీరికి పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని వెంటనే అంగన్వాడీ ఆయాలను వీళ్లకు నియమించాలని సిఐటియుగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయకపోతే ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,అంగన్వాడి టేకులపల్లి ప్రాజెక్టు కార్యదర్శి కొండపల్లి శకుంతల లు పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ప్రాజెక్టు అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇక్కడున్న సమస్య తీవ్రతను తెలుసుకొని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని లేనియెడల ఆందోళనకు పూలుకుంటే జరిగే ఎటువంటి పరిణామాలకు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో, అనసూర్య, శ్రావణి, జయ శ్రీ, కోటమ్మ, వెంకట్ నర్సమ్మ, రాంబాయి, సరిత, అరుణ కుమారి, సరిత, సత్యవతి, లీలావతి, అన్నపూర్ణ, రాణి, సుభద్ర, సుజాత, సుశీల, జై చిత్ర, తదితరులు పాల్గొన్నారు.




## ఇంద్రమ్మ కమిటీలు అందరి సమక్షంలో వెయ్యాలి

### బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా దామ్య తండ గ్రామపంచాయతి ప్రజలందరికీ నమస్కారం ఇందరమ్మ ఇల్లులు ఇవ్వటం కొరకు గ్రామ కమిటీలు గ్రామ సభ నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ తెలిసే విధంగా కమిటీలు నిర్వహించాలి. గ్రామసభ నిర్వహించకుండా తండాలో ఉన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు రహస్యంగా పేర్లను మండల అధికారి కి పంపినారు. ఈ కమిటీ వాళ్లు కాంగ్రెస్ లీడర్లు ఎవరికి చెప్తే వాళ్లకు ఇల్లు మంజూరు అయ్యే విధంగా వాళ్ల అనుచరులను కమిటీలో తీసుకోవద్దు ఈ పద్ధతి మంచిది కాదని మహబూబాబాద్ ఎంపీవో, గ్రామ కార్యదర్శి ని, బీఆర్ఎస్ పార్టీ నుంచి కోరుకుంటున్నాను. లేని యెడల తండాలో తీవ్ర వాగ్వాదానికి దారి తీస్తుంది. దయచేసి వేసిన కమిటీని రద్దు చేసి గ్రమ సభ నిర్వహించి ప్రజల సమక్షంలో కమిటీ వెయ్యాలి.

## తపస్ మెదక్ జిల్లా మహిళా కార్యదర్శి గా కె. విజయ



దుబ్బాక ఆర్.సి (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా కె. విజయ ఎంపీపీఎస్ తాతా పాపాన్ పల్లి,తుప్రాన్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ జిల్లా లో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

# శరవేగంగా కల్వకుర్తి -నంద్యాల జాతీయ రహదారి పనులు!!

## 1800 కోట్లతో జాతీయ రహదారి పనులు!! సోమశిల దగ్గర తీగల వంతెన నిర్మాణం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): కల్వకుర్తి - నంద్యాల 167వ జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి, నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలోని కోట్రా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలోని ఆత్మకూర్ వరకు చేపడుతున్న ఈ జాతీయ రహదారి నిర్మాణం పనులకు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ 1800 కోట్ల రూపాయలు కేటాయించగా అందులో 629 కోట్లను విడుదల చేసింది, ఈ నిధులతో కల్వకుర్తి నుంచి వయా నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి, కల్వకోల్ ,కొల్లాపూర్ సింగోటం ఎక్స్ రోడ్ మీదుగా సోమశిల కృష్ణానది వంతెనపైన తీగల బ్రిడ్జి ఐకాన్ నిర్మాణంతోపాటు నంద్యాల వరకు ఈ పనులు చేపడుతున్నారు, ముందుగా మొదటి విడత కల్వకుర్తి దగ్గర కోట్ర నుంచి పుష్కా నది వరకు 629 కోట్ల రూపాయలతో ఇరువైపులా నాలుగు లైన్ల జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులను అధికారులు చక చకా చేపడుతున్నారు అదేవిధంగా కృష్ణ నది వంతెన తీగల బిడ్జి నిర్మాణానికి 600 కోట్లను కేటాయించారు, ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు వచ్చే వేసవికాలంలో ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు, ఇప్పటివరకు 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనులకు గాను నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 362 ఎకరాలను సేకరణ కింద ప్రభుత్వం భూమిని సేకరించి పనులు చేపట్టింది, కల్వకుర్తి నియోజకవర్గంలో 106 ఎకరాలు, నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 76 ఎకరాలు, తాడూర్ మండలంలో 63 ఎకరాలు, కొల్లాపూర్





నియోజక వర్గంలో 50 ఎకరాలు, పెద్ద కొత్తపల్లి మండలంలో 40 ఎకరాలు చొప్పున భూమిని సేకరించి జాతీయ రహదారి పనులను చేపడుతున్నారు, మొత్తం 167వ జాతీయ రహదారి నిర్మాణం పనులు 173 కిలోమీటర్ల వరకు ఉంటుందని, ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే దాదాపు హైదరాబాద్ నుంచి తిరుపతికి 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని అధికారులు అంటున్నారు, జాతీయ రహదారి నిర్మాణం చేపట్టడానికి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుర్తి బిజెపి కేంద్ర ఓబీసీ మోర్చా నాయకులు పి ఆచారి, నాగర్ కర్నూల్ బిజెపి నాయకుడు దిలీప్ ఆచారి, ఇటీవల బీజేపీ పార్టీలో చేరిన అచ్చంపేట మాజీ ఎంపీ పోతుగంటి రాములు, తదితరులు ఎంతో కృషి చేశారని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు, అన్ని రంగాల్లో వెనుకబడ్డ నాగర్కర్నూల్ జిల్లా ముఖ్యంగా కొను పుస్తె కొల్లాపూర్ అనే పేరు తెచ్చుకున్న కొల్లాపూర్ నియోజక వర్గం ఇక రాబోయే రోజుల్లో మరో బొంబాయి గా తయారవుతుందని ఈ నియోజకవర్గ ప్రజలు అంటున్నారు, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోపాటు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కరి, బిజెపి తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎంపీ బండి సంజయ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, తదితరులు తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజల కోసం ఈ నిర్మాణం చేపట్టి అవసరమైన నిధులను మంజూరు చేయడం పట్ల తమ రూపు రేఖలు మారతాయని ఈ ప్రాంత ప్రజలు ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు, జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కాకముందే కొల్లాపూర్ నియోజక వర్గంలో నాగర్ కర్నూల్ కల్వకుర్తి ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి, రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా కోటి రూపాయల ధర పలుకుతుందని ఆయా నియోజకవర్గం లోని రాజకీయ నాయకులు రైతులు అంటున్నారు, ఎన్నో దశాబ్దాల కాలం నుంచి ఎదురుచూస్తున్న కొల్లాపూర్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ త్వరలో తీరబోతుందని చెప్పవచ్చు, ఇప్పటికే జాతీయ రహదారి పనులు 70% పూర్తి అయ్యాయి, సోమశిల దగ్గర ఐకాన్ తీగల బ్రిడ్జి నిర్మాణం పనులు కూడా అతి తొందరలోనే చేపట్టడానికి బిజెపి పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు, విద్య పరంగా ,వ్యాపార పరంగా వాణిజ్యపరంగా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించడం ఖాయమని పలువురు రాజకీయ మేధావులు విశ్లేషకులు విద్యావంతులు అంటున్నారు,



### బిజెపి పుణ్యమే జాతీయ రహదారి
### బిజెపి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు



నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని అన్ని రంగాలలో వెనుకబడిపోయిన కొల్లాపూర్ ప్రాంతాన్ని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో అభివృద్ధి దిశలో ముందుకు తీసుకుపోతున్నామని నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్లెని సుధాకర్ రావు అన్నారు, కొల్లాపూర్ నియోజక వర్గం మీదుగా 167వ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీరుతుందని, సోమశిల కృష్ణానది తీగల బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి ఈ జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిజెపి పార్టీ నీ మించిన పార్టీ లేదన్నారు, రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం తధ్యమని అన్నారు,

### బిజెపితోనే అభివృద్ధి సాధ్యం,,
### బిజెపి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్






దేశంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే భారతీయ జనతా పార్టీ తప్ప మరి ఏ పార్టీకి సాధ్యం కాదని వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అన్నారు, నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి, కొల్లాపూర్, నియోజకవర్గాలు ఈరోజు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని ఎందుకు ప్రధాన సాక్ష్యం 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనులను కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ హయాంలో అవసరమైన నిధులను కేటాయించి పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు, దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచిన గత పాలకులు వెనుకబడ్డ కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేదని అందుకే బిజెపి కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఏ సుధాకర్ రావు ఆధ్వర్యంలో జాతీయ రహదారి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తొందరలోనే సోమశిల నిర్మాణం పని కూడా పూర్తి అవుతుందని ఆయన అన్నారు, ఇచ్చిన మాటకు కట్టుబడి భారతీయ జనతా పార్టీ ఈ జాతీయ రహదారి పనులు చేపట్టి తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించిందని అందుకే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, తెలంగాణలో 8 స్థానాలు గెలుపొందిందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగర వేస్తామని రామన్ కోట్ అన్నారు, అంతేకాక వనపర్తి జిల్లాలోని పెబ్బేర్ వయా చిన్నంబాయి గోవర్ధనగిరి, కొల్లాపూర్ వరకు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన సందర్భంగా చెప్పారు, ఈ పనులు కూడా బిజెపి మంజూరు చేసి చేపట్టడం జరుగుతుంది అన్నారు,

## ఉపాధ్యాయులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలి :తపస్



దుబ్బాక ఆర్.సి(గౌతమ్ న్యూస్): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ఎప్పుడు ముందుందని, రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తపస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, భవాని, శ్రీవాణి రమ ,రమాదేవి, ఉమామహేశ్వరి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కి అందజేసిన కాట్రపల్లి యువత



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను కాట్రపల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు, కలుశం కమిటీ ద్వారా నాకు అందే విధంగా చూసిన జగన్మాతకు, కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత చీకటి ప్రశాంత్ గౌడ్, సురేష్ గౌడ్, సంతోష్ గౌడ్, ప్రణయ్, మహేష్, సందీప్, సాయికుమార్, రాజకుమార్, రాజేంద్ర చారి, స్రవంతి, వెంకటేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## జల్, జంగల్ జమీన్ పై హక్కులు కల్పించాలి

### కోమురం భీం వర్ధంతి

### గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): గురువారం దళిత, గిరిజన, బహుజన సంఘాల ఆధ్వర్యం లో మహబూబాబాద్ కోర్టు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొమురం భీం 84 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గుగులోత్ కిషన్ నాయక్ హాజరై మాట్లాడుతూ కొమురం భీమ్, గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ- సోంబాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించాడు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కేరిమెర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లింది. అక్కడ వాళ్ళు సాగుచేసుకుంటున్న భూమిని సిద్దిఖీ అనె జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతన్ని హతమార్చి అస్సాం వెళ్ళిపో యాడు. అక్కడ ఐదేళ్ళపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కెరమెరి గ్రామానికి చేరుకున్నాడు. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, అటవీ సిబ్బంది అరాచకాలను ఎండగట్టేలా 12గుడాలను ఏకం చేసి స్వయం పాలన కోసం సైన్యంమీద కొమరం కొదమసింహం లా గర్జించాడు. కుర్దుపటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో అర్ధరాత్రి కొమరం భీము స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయూడు. అప్పటి నుంచీ ఆ తిథి రోజునే కొమరం భీమ్ వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీ. కొమురం భీం పోరాటాన్ని చూసి నిజాం ప్రభుత్వం దిగొచ్చి జల్, జంగిల్, జమిన్ పై హక్కులు కల్పించాయి, కాని నేటి ప్రభుత్వాలు ఈ హక్కులను కాలరాస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు పొడు సాగు చేసుకుంటున్న ప్రతి ఆదివాసి కుటుంబానికి హక్కు పత్రాలు కల్పించాలని, ఆదివాసీల పై జరుతున్న దాడులు ఆరికట్టాలన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలెక్టరేట్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించిన ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ గుర్తు చేశారు.ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం,పెద్దది మహాభారతం అని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించినది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయినా వాల్మీకి, ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా కవులుగా మారారు అని అన్నారు. ఇతిహాసాల్లోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియచెప్పే బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్ర గురించి తెలుసుకోవడం నేటి తరాలకు చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి, బీసీ సంఘ నాయకులు మురికి వెంకన్న, భోగా నందకిషోర్, ఉలవల రాములు, గట్టేశం, కోడుమూరు సత్యనారాయణ, గుర్రం శ్రీనివాసరావు, చల్లా శివ, చెప్పా శ్రీనివాస్, చెప్పా వెంకటేశ్వరరావు, గొలుసు శ్రీనివాస్ రావు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షోయబుల్లా ఖాన్ జయంతి మరియు కొమారంభీం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

### డోలి సత్యనారాయణ



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో షోయా బుల్లాఖాన్ జయంతి, కొమరం భీం వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. డోలి సత్యనారాయణ మాట్లాడుతూ నైజాం నవాజ్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జర్నలిస్ట్ గా ఆనాటి పరిపాలనకు ప్రజల ఇబందులను తన పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేసి, తెలంగాణ సాయుధ పోరాటాన్ని సమరించి, ప్రజలకోసం నిజాం ప్రభువులకు వ్యతిరేకంగా వార్తలు వ్రాసినందుకు హైదరాబాద్ నడిబోడ్డున అతి కిరాతకంగా చంపీవేసారు. వారి త్యాగమే తెలంగాణ ప్రజలకు పూర్తినిచ్చి కొమరంభం - అసిఫాబాద్ జిల్లాలోని జోడోఘాట్ ప్రాంతంలోని 12 పరిగణల ప్రాంతాలను జుల్, జంగల్, జమీన్ నినాదంతో సాయ్నిధ పోరాటాన్ని నడిపిన మహనీయడు కామరంభీమ్ అని పేర్కొన్నారు. ప్రపంచ పోరాటాలలో ఆదివాసి, మోదులుగా కొమరం భీమ్ చిరస్మరణీయుడు. ఆయనకు ఈ రోజు కొన్ని వాళ్ళు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాడుప్స మధ్యలో పరమాత్మ చారి, మాజీ మున్సిఫల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, జానివర్ ప్రిన్సిపాల్ గట్ల శ్రిపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కే.బి.శంకర్ విద్యారిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ ఎస్ పి ఆదేశాల మేరకు గురువారం గుడుంబా నిర్మూలన కోసం బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సోదాలు చేయగా సూరబోయిన సావిత్రి, పెంకు తండాలో భూక్యా కోమటి ల వద్ద నాటు సారా, బెల్లం పానకం పట్టుకున్నారు.వీరి వద్ద నుండి సుమారు 50 లీటర్లు గుడుంబా,200 లీటర్ల బెల్లం పానకం పట్టుకొని వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంజాబ్ గడ్డలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రులు ముగింపు సందర్భంగా రామవరం పట్టణంలోని పంజాబ్ గడ్డ 8వ మున్సిపల్ వార్డులో రెల్లిబస్తి కనకదుర్గమ్మ గుడి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య . అనంతరం ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రులు వాడవాడల నిర్వహించటం ఎంతో సంతోషకరమని ఆయన ఆలయ కమిటీ సభ్యులని అభినందించారు అన్నదాన కార్యక్రమం నిరుపేదలైన ప్రజలకి ఒక పూట తిని ఒక పూట తినాక పేద ప్రజలకు ఆకలితో బాధపడుతున్నారు ఆలయ కమిటీ సభ్యులు పేద ప్రజలకు అన్నదానం ఉపయోగపడేలా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం చేసే అన్నదాన కార్యక్రమం పేద ప్రజలకు ఉపయోగపడి పేద ప్రజలు కడుపునిండా తిని ఆకలి తీర్చుకుంటారు ఆ కనకదుర్గ దేవి నవరాత్రుల వలన పేద ప్రజలు కడుపునిండా అమ్మవారి ప్రసాదం తిని వారు ఆలయ కమిటీ సభ్యులకి ఆశీస్సులు అందజేస్తారు మనం చేసే పని పదిమందికి మేలు చేసే విధంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటి మోహన్, కృష్ణ, రాజబాబు ,మురళి, భద్రం ,రమేష్, సత్తి ,ఆలయ కమిటీ సభ్యులు కోన వెంకటేశ్వర్లు, కోన హరి, కోన శ్రీనివాస్, మధు, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మను దర్శించుకొనుటకు పాదయాత్ర



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం లోని గోలియాతండగ్రామపంచాతీ నందు శ్రీ కోదండ రామాలయంలో శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహెూత్సవం అమ్మవారి ప్రత్యేక పూజలు పూర్తిచేసిన ఆచార్యులు శ్రీరంగం విజయ్ సాయి చక్రి భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం నుండి విజయవాడ వరకు గురువారం ఉదయం ఐదు గంటలకు పాదయాత్ర తో ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న దుర్గమ్మను దర్శించుట కొరకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో శ్రీకోదండ రామాలయం కమిటీ సభ్యులు మరియు శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి మహెూత్సవ కమిటీ సభ్యులు అందరూ సుభిక్షంగా వెళ్లి రావాలని మనసారా అమ్మవారిని కోరుకుంటు వారి పాదయాత్రకు స్వాగతం పలికారు

# ప్రమాదకరంగా మారుతున్న రహదారులు

### దట్టంగా పెరిగిన మొక్కలు, చెట్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్న పొదలు 36 గ్రామపంచాయతీలో తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మండలంలోని 36 గ్రామాల నడుమ గల రహదారులు చెట్లు, పొదలతో మూసుకుపోయి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. రహదారులకు ఇరువైపుల చెట్లు, పొదలు మూసుకొని రావడంతో రహదారి సగమే కనిపిస్తుంది. ఎదురుగ వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనిపించని పరిస్థితి. దీంతో అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి. మండలంలోని 36 గ్రామ పంచాయతీల మధ్య గ్రామాలకు వెళ్ళే రోడ్లకు ఇరువైపులా చెట్లు గుబురుగా పెరిగాయి. వీటిని తొలగించాల్సిన సంబంధిత శాఖ పట్టించుకోకపోవడంతో ఆయా రహదారులపై రాకపోకలు సాగించే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు రెండు మూడేళ్ళుగ ఈ రహదారులను పట్టించుకున్న నాధుడే లేదు. ప్రధానంగా మూలమలుపుల వద్ద మూసుకుపోయిన రోడ్లతో ఎదురుగా వచ్చే వాహనాలే కనిపించంలేదు. ఫలితంగా ప్రమాదాలు చోటు చేసుకుంటుండటంతో ప్రాణనష్టం సంభవిస్తుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా రహదారులకు ఇరువైపుల పెరిగిన పొదలను తొలగించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం, ఆపరేషన్స్ ) డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరక్టర్ (ఈ అండ్ ఎం , ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిది డైరక్టర్ (ఈ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, శాఖాధిపతులు, అధికారులు మరియు ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో మరియు పూలతో ఘనం గా నివాళులు అర్పించారు.అనంతరం ఈ సంధర్భముగా డైరక్టర్ (ఈ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు మన సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని తెలిపారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాషం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో మరియు మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని కోరారు. అదే విధముగా మనం కూడా గత ఏడాది ఏవిధముగా మన సంస్థకి నిర్దేశించిన లక్ష్యాలను ఏవిధముగా సాధించామో, ఈ ఏడాది కూడా మన లక్ష్య సాధనకు సమిష్టి కృషిచేసి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి డైరక్టర్ (ఈ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు తో పాటు కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ లైజనింగ్ ఆఫీసర్ హరి శంకర్, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య, జిఎం(ఈ అండ్ ఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(వెల్ఫేర్ అండ్ ఆర్సి) పి.సామ్యూల్ సుధాకర్, జిఎం టెక్నికల్ సర్వీస్ సోమయాజులు వి రామ మూర్తి, జిఎం(ఎఫ్-ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(పర్సనల్) ఈఈ - సిఎస్ఆర్ బెనెడిట్ట్ నికోలస్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 న సంస్మరణ కార్యమాలు నిర్వహించబడుతాయని,ఈ పోటీలకు విద్యార్థులతో పాటు,యువ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవలి కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 × 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు.




ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు.
మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు.
అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన.
ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ.
ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు.
సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్.
మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది.ఈ నెల 20 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పిఆర్ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు.

# ఘనంగా కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు

- కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు.
- కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక.
- తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత కొమరం భీమ్.
- జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాడిన మహనీయుడు.
- కొమరం భీమ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే తరాల్ని ముందుకు నడపాలి.
- ఇతరులు మన జాతీ పై దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలి.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్.



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి కుల దొర పటేల్లు వీసం రాంమ్మూర్తి, వట్టం వెంకటేష్, మెస్సు సురేష్ ఆధ్వర్యంలో ఈ రోజు కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకని, తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత కొనియాడారు. అలాగే కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని, నిజాం పరిపాలనలో ఆదివాసి ప్రజలపై మహిళలపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న క్రమంలో ముందుండి పోరాడిన పోరాట యోధుడని, అలాంటి గొప్ప నాయకుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకొని మన రాబోయే తరాలను ముందుకు నడపాలని, ఇతరులు మన జాతీ పై కానీ, మనపై గాని దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావూరి రామచంద్రయ్య,చాట్ల సంపత్, పూసం వెంకటేశ్వర్లు, కారు పోతుల రాంమ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం, మెస్సు రామయ్య, పోలయిన నాగేశ్వరరావు, కొట్టం వీరస్వామి, కుంజ వెంకటేష్,తాటి సారయ్య, వాసం,బాయ్యమ్మ, ఈసాల స్వరూప, గట్టు శీను, రామయ్య, పసుపులేటి సతీష్, పుల్లూరి బాలరాజు, ఈసం రాజు, పులసం రమేష్, దారం విరెంకుల్, ఇర్ప సాంబశివరావు,వట్టం సాంబశివరావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీల - కాంగ్రెస్ పార్టీ కమిటీల

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా




బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు కాంగ్రెస్ పార్టీ కమిటీలుగా నిర్మాణం చేసుకోవడానికి వ్యతిరేకిస్తూ గురువారం బయ్యారం మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సీనియర్ అసిస్టెంట్ గారికి నిమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ మైదానం మండల కార్యదర్శి, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు చేయాలని ప్రతిష్టాత్మక కార్యక్రమం మొదట్లోనే నీరుగారిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని వారి విమర్శించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ కార్యక్రమంలో కూడా టిఆర్ఎస్ కార్యకర్తలు డబల్ బెడ్ రూములు అమ్ముకొని అర్హులైన వారికి అందకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించినట్లే కాంగ్రెస్ పార్టీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తుందని, ఇందిరమ్మ కమిటీలు ప్రజాస్వామ్యబద్ధంగా కాకుండా అప్ర ప్రజాస్వామికంగా కమిటీలు నిర్మాణం చేసుకుంటున్నారని, గ్రామ సభలు ద్వారా కమిటీలు ఎన్నిక కాకుండా ఇష్టానుసారంగా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కమిటీలలో ఎవరు ఉండాలో నిర్ణయించుకోవడం సిగ్గుచేటని వారు తీవ్రంగా విమర్శించారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవహరించినట్టుగా కాంగ్రెస్ పార్టీ కూడా ఇందిరమ్మ ఇండ్లను కాల్ చేయడానికి, లక్షల రూపాయలు దండుకోవడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే కమిటీలను రద్దు చేసి ప్రజాస్వామికంగా ఇందిరమ్మ కమిటీలను నిర్మాణం చేసి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తు కార్య చరణకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతకాని రాకేష్, తిరుమలేష్ లింగమల్లు ,భూషణ్ రావు,పొన్నం రమేష్, మంగీలాల్, మహేష్ ,భగవాన్, హనుమ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ సక్రాంనాయక్ కు

## కిసాన్ పరివార్ రూ.10వేల ఆర్థిక సహాయం



డోర్నకల్ (గౌతమ్ న్యూస్): వైద్యపరంగా సహకరిస్తామని హామీఇచ్చిన సిఈఓ డాక్టర్ వివేక్. మంచానికే పరిమితమైన డోర్నకల్ మండల జర్నలిస్ట్ సక్రాంనాయక్ పరిస్థితి ని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ దృష్టికి తీసుకవెళ్ళిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.మానవత్వంతో స్పందించి బూర్గుపాడు శివారు దుబ్బతండా లోని సక్రాంనాయక్ ఇంటికి వచ్చిన సిఈఓ వివేక్.స్వతహాగా వైద్యుడు కావడంతో సక్రాంనాయక్ మెడికల్ రిపోర్ట్ లను పరిశీలించి హైదరాబాద్ లోని వైద్యులతో పోన్ లో మాట్లాడిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్. తక్షణ సహాయంగా రూ.10వేల చెక్కును అందజేసిన సిఈఓ వివేక్ హైదరాబాద్ ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో తనకు పోన్ చేస్తే కిసాన్ పరివార్ పక్షాన మెరుగైన వైద్యసహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చి, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పిన డాక్టర్ వివేక్.జర్నలిస్ట్ ల సహకారాన్ని తమ సంస్థ కోరుకుంటుందని, అదే సందర్భంలో వారికి ఏ.కష్టం వచ్చినా తము పరివారం లోని సభ్యునిగా భావించి, బాధ్యతగా అండగా కిసాన్ పరివార్ నిలుస్తుందని ఈ. సందర్భంగా సిఈఓ డాక్టర్ వివేక్ తెలిపారు.తమ వినతికి స్పందించి స్వయంగా వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించడంతోపాటు, మానసికంగా ధైర్యాన్ని అందించిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు, కిసాన్ పరివార్ సంస్థ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, డోర్నకల్ మండల అధ్యక్షులు సరేష్, ప్రధానకార్యదర్శి ప్రకాష్, బాధ్యులు యాకేష్, యువరాజ్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, కిసాన్ పరివార్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుపహాడ్ లో ఘనంగా కొమరం భీమ్ వర్థంతి



డోర్నకల్ ( బూర్గుపహాడ్ )(గౌతమ్ న్యూస్): జై ఆదివాసి జై జై నాయకపోడు.జల్. జంగల్. జామిన్ నినాదంతో అడవి బిడ్డల స్వచ్ఛ స్వతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడుగిరిజనుల ఆరాధ దైవమైన కొమరం భీమ్ 84 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు తన భూమిలో నుంచి నిర్ధాక్షణంగా గెంటేయడంతో కొమరం భీ ఆధ్వర్యంలో 1940 జోడేఘాట్( బాబీ జెర్రీ ) సాయుధ తిరుగుబాటు మొదలైంది ఆదివాసి స్వయం పాలన కోసం అయన చేసినజోడేఘాట్ తిరుగు బాటు మహో జోలగా చరిత్ర నిలిచింది ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శంగా కొమరం భీమ్ ఆశయంతో ఆయన అడుగుజాడల్లో పని చేద్దామని నాయకపోడు సేవా సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో దబ్బా వెంకన్న, డోర్నకల్ మండలం సిపిఎం నాయకులు అన్నే గాని శ్రీనివాస్, దబ్బా ముత్యాలదరావు,చిర్ర శ్రీను, దబ్బా అజయ్ కుమార్, దబ్బా శ్రీరామ్.

# ఆచార్య శ్రీ వాల్మీకి జయంతి వేడకను నిర్వహించిన

# కొత్తగూడెం ఏరియా సింగరేణి యామాన్యం




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం :కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయులు ఆచార్య శ్రీ వాల్మీకి మహర్షి గారి జయంతి వేడకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ ఆచార్య శ్రీ వాల్మీకి మహర్షి భారతీయ కవి, రామాయణ రచయిత అని వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. మన భారతీయ పురాతన రామాయణం గ్రంథం తెలిసిన ప్రతి ఒక్కరికి ఆ కావ్యం రాసిన వాల్మీకి కూడా తెలుస్తుందన్నారు. పురాణాలలో వాల్మీకిని మొదట బోయవానిగా, దొంగగా జీవించారని, అయితే వాల్మీకి బ్రహ్మపుత్రుడని, సత్యయుగంలో బ్రహ్మ ఆగ్రహానికిలోనై శాపగ్రస్తుడయ్యాడని, ఆ శాపం వలన అతడు పతితుడై, క్రూర కర్మలు చేయుచూ బోయలతో కలిసి పోవడం జరిగింది అని అన్నారు. దాంతో శూద్రులతో కలిసి తిరుగుతూ ఒక బోయ యువతిని పెండ్లాడాడన్ని, ఆ అడవిలోనే ఉంటూ ఆ దారి వెంట పోయే వారిని దోచుకునే వాడని అన్నారు. ఒక రోజు సప్త ఋషులు వస్తే వారిని దోచుకునేందుకు ప్రయత్నించి కమండలం లాక్కున్నాడాని, అప్పుడు మునులు 'నీ కుటుంబ పోషణకై నీవు ఇంత పాపము మూటగట్టుకుంటున్నావు. మరి నీవు సంపాదించిన ధనంతోపాటు పాపమూ పంచుకుంటారేమో అడిగిరా, నువ్వు తిరిగి వచ్చే వరకు మేం ఇక్కడే ఉంటాం' అన్నారట.'మమ్మల్ని పోషించడం నీ విధి, నీవు ఆర్జించిన పాప పుణ్యాలతో మాకు సంబంధం లేదు' అన్న భార్య మాటలు విని వాల్మీకి విరక్తితో వచ్చి ఆ మునులనే తరుణోపాయము అడిగాడు. రామ నామమును ఉపదేశించినారట మునులు. ఆ పలుకు పలకడం కూడా కష్టమైనదట. 'మరా మరా' పలుకుల ప్రవాహంలో 'రామ' నామమే జనించి ధ్వనించినదట. అలా వాల్మీకి తమసా నదీ తీరమున ఘోరమైన తపస్సు చేశాడట. అప్సరసలైన రంభ, ఊర్వశిలను ఇంద్రుడు పంపించి తపోభంగం చేయ ప్రయత్నించినా దానికి స్పందించకుండా వాల్మీకి కఠోర తపస్సులో ఉండగా అతని శరీరంపై పుట్టలు లేచాయట. చెట్లు మొలిచాయట అంతటి దీక్ష నిష్ట తోటి తపస్సు చేశారన్నారు. అలాగే విష్ణుమూర్తి రామునిగా అవతార మెత్తుతారని నారదుడు విన్నాడట. విన్న విషయం ఎవరికీ చెప్పవద్దని నారాయణుని ఆజ్ఞను మీర లేక చెట్టుకూ చేమలకూ చెప్పుకున్నాడట నారదుడు. అలా చెట్టూ పుట్టకు చెప్పిన కథను వాల్మీకి విన్నాడట. ఆ తర్వాత బ్రహ్మయే వచ్చి 'రామాయణము రచింపుము' అని వాల్మీకితో చెప్పాడనీ అంటారు. అడవిలోని సీతమ్మను ఆదరించడంలో గానీ, కుశలవలకు నామకరణము చేసి విద్యాబుద్ధులు చెప్పడంలోనూ వాల్మీకి పాత్ర ఉందని అన్నారు. వాల్మీకి రామ కథ రాస్తూ మరో వంక కథలో తనూ ఉండటం ఆసక్తిని గొలుపుతుంది. లవకుశలచే రామాయణ గాధ పాడించిందీ వాల్మీకేనని చెబుతారు. 'వల్మీకం' అంటే 'చీమల పుట్ట'. వల్మీకం నుంచి పునర్జన్మ పొందిన వాడు కావడం వల్ల 'వాల్మీకి' అయినాడు!. 'గజదొంగ'గా జీవిత మొకటయితే మహా ఋషిగా 'మహర్షిగా' దిద్దుకున్న జీవితం మరొకటి! ఆది కావ్యంగా రమణీయ కథా కావ్యంగా 'రామాయణం' చిరస్మరణీయం. అలాంటి రామాయణానికి ఇంటి పేరు వాల్మీకి! అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఏరియా ఉపాధ్యక్షుడు కే.రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ మదన్మోహన్ సీనియర్ పిఓ ఎం. మురళి, జి సంఘమిత్ర, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు సిహెచ్ సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన పల్లెల్లో గుడుంబా మంటలు

### యువత ను కబలిస్తున్న మహమ్మారి.

### రోడ్డున పడుతున్న కుటుంబాలు.

### మండలంలో యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు...

### రహస్య స్థావరాలలో గుడుంబా తయారీ కేంద్రాలు.

### గుట్టు చప్పుడు కాకుండా గ్రామాలకు తరలింపు..

### అప్కారి శాఖ తనిఖీలు శూన్యం.



బయ్యారం(గౌతమ్ న్యూస్): గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడం లో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి.నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడం,ఎంతో మంది యువత మధ్యలోనే తనువులు చాలిస్థున్న సంఘటనలు అనేకం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా పై నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది.కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా గుడుంబా తయారు చేస్తూ,మండల మైధాన,పట్టణ కేంద్రాలకు తరలిస్తూ ఓకుటీర పరిశ్రమగా వారి దందా కొనసాగిస్థున్నట్లు సమాచారం. బయ్యారం మండలంతో పాటు వివిధ గ్రామాల్లోకి వలస వచ్చి, స్థానికంగా పని చేస్తున్న కూలీలు ఎక్కువ డబ్బులు చెల్లించి మధ్యాన్ని కొనలేక స్థానికంగా సారా కొనుగోలు చేసి బహిరంగంగా తీసుకెళ్తుండటం చర్చనీయాంశమైంది.మద్యానికి అలవాటు పడ్డ కూలీలు తక్కువ ధరకు సారా లభిస్తుండడం తో వాటిని సేవించి అనారోగ్యం పాలవుతున్నట్లు సమాచారం.

### సారా తయారీ ఎక్కడ?

"బయ్యారం మండలంలోనే విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం స్థానికులలో మొదలైంది. మండల పరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా అనే అనుమానాలు బలంగా ఉన్నాయి. గుడుంబా తయారీ దారులు పంట పోలాల మధ్య న డెన్ లు ఏర్పాటు చేసుకొని గుడుంబా కాచి , టు వీలర్ వాహనాలపై



నిత్యం వివిధ ప్రాంతాలలోకి సరఫరా చేస్థున్నట్లు సమాచారం. అక్కడక్కడ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడుల సందర్భంలో వారిపై మహిళలను ఉసిగొల్పి దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి.

### బెల్టు మధ్యం కొనలేక ..యువత గుడుంబా వైపు...

వందల రూపాయలు ఖర్చు పెట్టి మద్యానికి బానిసైన వారు బెల్టుషాపుల లో కొనుగోలు చేయడం కోకొల్లలు చూశాం. అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు ,మత్తుకు బానిసైన యువత ,ఇతరులు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేస్థునట్లు సమాచారం. దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేసినట్లు స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అప్పటినుండి నాటు సారా కు అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. వీటన్నిటినీ



నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులతో బెంబేలెత్తిపోతున్న స్థానిక మహిళలు నాటుసారా కూడా దొరుకుతుండడంతో తమ కుటుంబంలోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు.ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమ గుడుంబా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

# పత్తి రైతు గోస..పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ..

### సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్..



నర్సంపేట(గౌతమ్ న్యూస్): పత్తి రైతు గోస పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నతో చెలగాటమాడుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్ అయ్యారు. నర్సంపేట బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది మాట్లాడుతూ గత 45 రోజులుగా నిత్యం కురుస్తున్న వర్షాలతో తెలంగాణ ప్రాంత రైతాంగం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వర్షాలతో దాదాపు 70% దిగుబడి తగ్గింది.30%కూడా దిగుబడి వచ్చే గ్యారెంటీ లేదన్నారు వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8-10 క్వింటాళ్ళ పత్తి దిగుబడి రావాల్సి ఉంది.కానీ ఈ సారి ఎకరాకు 2-3 క్వింటాళ్ళ వరకే దిగుబడి వస్తుండటంతో రైతులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. పెట్టిన పెట్టుబడిలో 50%పెట్టుబడి చేతికి వచ్చే పరిస్థితి లేదు.పంట నష్టపరిహారం ఇవ్వటానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ చట్టంలో ఏ పంట ఐనా అకాల వర్షాలతో,ఇతర పకృతి వైపరిత్యాల వల్ల 33% మించి పంట నష్టం జరిగితే చట్టం ప్రకారం రైతు నష్టపరిహారం పొందడానికి అర్హులని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల జీవోలు చెబుతున్నాయి. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతుల గోసపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 43,76,043 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు అయినట్టు క్రాప్ బుకింగ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ పొందుపరిచింది.గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ధాన్యానికే కాకుండా పత్తికి కూడా క్వింటాల్ కు 475 రూపాయల బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పింది. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 8 క్వింటాళ్ళు వస్తుందనా అంచనా వేసింది.1663 కోట్ల రూపాయలు తెలంగాణ పత్తి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సింది.కానీ రాష్ట్రంలో పత్తి అకాల వర్షాలతో పంట దిగుబడి పూర్తిగా పడిపోయింది.పెట్టుబడులు పూర్తయ్యాయి. నిబంధనల ప్రకారం 33% పంట నష్టపోయినా నష్టపరిహారం ఇవ్వాలని ఉన్నా,70% నేడు పంటలు నష్టపోయి ఉన్నాయి..పండిన రెండు మూడు క్వింటాళ్ళను ప్రైవేటు మార్కెట్ కు వెలితే 6-7 వేల లోపే ధర పలుకుతుండటంతో రైతు నడ్డి మరోమారు విరిచినట్లౌతుందని అవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు,ధరలు నిర్ణయించడం కేంద్రప్రభుత్వ పరిధిలోని సీసీఐ పరిదిలో ఉంటుందని తెలిపారు. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రంలో ఉన్నప్పటికి సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవటం వీరి పనితనానికి నిదర్శనమని విమర్శించారు. రైతుల పట్ల ముఖ్యమంత్రికి,కేంద్రమంత్రులకు,ఈ ప్రాంతం నుండి గెలిచిన ప్రజాప్రతినిధులకు ఏ పాటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్రంలోని విస్తీర్ణంలో 1/3 వంతు పత్తి పంట సాగైంది.పత్తి రైతుల పరిస్థితిపై శాస్త్రీయ కోణంలో రిపోర్టులు తెప్పించుకుని ఇప్పటికే సమీక్ష నిర్వహించాల్సింది.భారీ వర్షాలతో ఇటీవల పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. పత్తి పంట నష్టం మాత్రం ఎక్కడా లెక్కకు రావటం లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 54 వేల పై చిలుకు ఎకరాల్లో పత్తి పంట సాగైనట్టు వ్యవసాయ శాఖ రిపోర్ట్ చేసింది.వ్యవసాయ శాఖ దిగుబడి అంచనా లెక్కల ప్రకారం 4లక్షల 34 వేల క్వింటాళ్ళ పైచిలుకు దిగుబడి వస్తుందని అంచనా వేసిందన్నారు. దీని ప్రకారం కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సుమారు 21 కోట్ల బోనస్ ఇవ్వాలి.కానీ అకాల వర్షాలతో పంట చేతికి రాలేదు.నర్సంపేట నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయతీలలో ఏ గ్రామంలో ,ఏ పార్టీ రైతు దగ్గరకు వెళ్లి సర్వే చేసిన వ్యవసాయ శాఖ అంచనా వేసిన దిగుబడిలో 70% తక్కువ గా దిగుబడి వచ్చింది. అంటే గత జీవోల ప్రకారం పంట నష్టపరిహారాన్ని పొందేందుకు ప్రతీ రైతుకు అర్హత ఉంది.కానీ ప్రభుత్వం సోయి తప్పి మొద్దు నిద్రలో ఉందని ఆరోపించారు.రైతుల సమస్యలు విస్మరించి రాజకీయాలనే పరమావధిగా ముందుకెల్తుంది..నడ్డి విరిగిన రైతన్నను పట్టించుకున్న పాపాన పోవట్లేదని దుయ్యబట్టారు. పంట దిగుబడి వచ్చిన చోట ఎకరాకు 475 రూపాయల బోనస్ చెల్లించాలి.పంట రాలేదు. కాబట్టి గతంలో నష్టపరిహారం ఇచ్చిన విధంగా నర్సంపేట నియోజకవర్గంలో నేడు 54 వేల ఎకరాల పత్తి పంట నాశనం ఐనందున 54 కోట్ల నష్టపరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ ఎక్కడా ముఖ్యమంత్రి స్థాయి నుండి,ఎమ్మెల్యే వరకు ఏ ప్రజాప్రతినిది అటువైపు ఆలోచన చేయటం లేదు.కనీసం సమీక్ష జరపడం లేదని విమర్శించారు. ఇప్పటికీ సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవటం వల్ల,వచ్చిన కాస్త దిగుబడి కూడా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ దరకు అమ్ముకోవాల్సి వస్తుంది. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకుంటే రైతులకు 7500/- మద్దతు దర పొందే అవకాశం ఉంది. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు మార్కెట్ లో 6-7 వేల దరకే అమ్ముకుని రైతులు నష్టపోతున్నారు.రైతు ఇంత తీవ్రంగా నష్టపోతుంటే ముఖ్యమంత్రి,మంత్రులు,ప్రజాప్రతినిధుల నుండి కనీసం ఎటువంటి సమీక్ష లేదన్నారు. రైతులకు ఖచ్చితంగా నష్టపరిహారాన్ని చెల్లించాలని,దీనిపై రైతుల పక్షాన సంబందిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం..రైతులు సైతం పోరాటాలకు సిద్ధమవుతున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ కన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, ప్రతిపాదించారు.. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కేంద్రానికి సిఫార్సు చేశారు.. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లయితే సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా నియమితు లవుతారు. నిబంధనల ప్రకారం..ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపం లో కేంద్ర న్యాయశాఖకు పంపిస్తారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలన కోసం పంపిస్తుం ది. ఆయన ఆమోదించిన తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయ మూర్తి బాధ్యతలను చేపడతారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వా త ఆ పదవిని చేపట్టడానికి ముందు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డి. వై. చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్. ప్రస్తుత ప్రధాన న్యాయబి మూర్తి జస్టిస్ డి.వై. చంద్ర చూడ్, పదవీకాలం ఈ ఏడాది నవంబర్ 11తో ముగుస్తుంది. ఆ మరుసటి రోజు అంటే నవంబర్ 12వ తేదీన జస్టిస్ ఖన్నా చీఫ్ జస్టిస్ గా బాధ్యతలను చేపట్టే ఛాన్స్ ఉంది. 6నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13వ తేదీన పదవీ విరమణ చేస్తారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం.బి.బి.ఎస్ చదువు కోసం పదివేలు ఆర్థిక సహాయం



ములుగు(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా , ఏటూరునాగారం మండలం , శంకరాజుపల్లి గ్రామంకు చెందిన జనగాం రాజేష్ మంచిర్యాల లో ఎం.బి.బి.ఎస్ లో సీట్ సాధించాడు. ఉచిత సీట్ అయినా సంవత్సరానికి 1 పదివేల రూపాయలు ఖర్చులు కావాలి.తండ్రి లక్ష్మయ్య కూలీ చేసుకునే కుటుంబం కావడంతో కొడుకును చదివించే స్థోమత లేక దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , ఖమ్మంకు చెందిన సుగ్గాల మురళి , సుగ్గాల నిఖిల ఆధ్వర్యంలో దాతల సహాయంతో సేకరించిన అమౌంట్ మొత్తము జనగాం రాజేష్ కు రూ10,000/ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , గజ్జెల సుహాన్సి , అలువల పృథ్వి , ఉప్పురపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ ,సుగ్గాల మురళి , సుగ్గాల నిఖిల , జాడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు బోధనా రుసుంను విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నర్సంపేట(గౌతమ్ న్యూస్): డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులకు పెండింగ్ లో ఉన్న బోధనా రుసుంను ప్రభుత్వం విడుదల చేయాలంటూ నర్సంపేట పట్టణ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్ మెంట్ మరియు అధ్యాపక బృందం నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అధ్యాపక బృందం గత మూడు సంవత్సరాల నుంచి బకాయి ఉన్న కళాశాల ఫీజు బకాయిలను లను వెంటనే విడుదలయ్యే విధంగా వారు కృషి చేయాలని కొరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఫీజు బకాయిలను వెంటనే విడుదలయ్యే విధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి ప్రవేట్ కళాశాల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల నిర్వహకులు జీజుల సాగర్, గోగుల ప్రభాకర్ రెడ్డి, మోర్తాల రాంరాజ్, బోనగాని రవీందర్, తిరుపతి , రాజేష్ ,పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో పలువురు చేరిక



ఖానాపురం (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళావారిపేటలో భారతీయ జనతా పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు అధ్యక్షతన బీఆర్ ఎస్ కు చెందిన పలువురు సభ్యత్వ ప్రముఖ్ పాపారావు, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా



ప్రతాప్ రెడ్డిల సమక్షంలో బిజెపీలో చేరారు. బిజెపీ పార్టీలో చేరిన ఖానాపురం మండల బీఆర్ ఎస్ నాయకులు రాదారపు అశోక్ ,సహదేవ్ మంగళవారిపేట గ్రామ నాయకులు గిరిబాబు , శ్రీకాంత్, రమణయ్య, శ్రీను, చంద్రయ్య, పాపయ్య, వెంకన్న, చిరంజీవి, కొమ్మాలు, వేణు, రమేష్, ఉపేందర్, భరత్, సమ్మక్క, లచ్చమ్మ, నాగలక్ష్మీ, రాధ, ఎలేంద్ర, రజిత, హైమ , నాగమణి, స్వరూప, ఎల్లమ్మ, సరోజన, వీరలక్ష్మి తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరంసభ్యత్వ ప్రముఖ్ పాపారావు, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా? గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారికి సభ్యత్వ నమోదు చేశారు. ఈసందర్భంగా డా? గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నరేంద్ర మోడీ గా నాయకత్వాన్ని బలపరుస్తూ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు బీజేపీలో చేరడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపీ జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు , సీనియర్ నాయకులు యాకసాయన్న , పాపయ్య ,ఎర్ర కళ్యాణి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , బిజెవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్ ,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను , బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , గోంది కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ల నుంచి పైసా వసూల్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైడ్రా కూల్చివేతలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి పేదల ఇండ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని, పేదల ఇండ్లను కూల్చివేయడం సరైనది కాదని, వాదనలు వినిపిస్తున్నాయి. బిల్డర్లు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన మోసానికి పేదలు నష్టపోయారని, పేదలకు ఏదో రకంగా న్యాయం చేయాలని,రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకోనుంది, రేవంత్ రెడ్డి సర్కార్ బాధితులకు పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం బిల్డర్ల నుంచి డబ్బులు రికవరీ చేసి బాధితులకు ఇప్పించాలని సర్కార్ భావిస్తోందని సమాచారం. కూల్చివేతల విషయంలో ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయంపై వైపు మొగ్గ చూపుతున్న ట్లు వార్తలు వస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, నాలాలు కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. గత రెండు మూడు నెలల వ్యవధిలో వందలాది ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేశారు. కాగా ఈ హైడ్రా కూల్చివేతలపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. పేదల ఇళ్లను మాత్రమే నేలమట్టం చేస్తున్నారని,రూపాయి రూపాయి కూడబెట్టుకుని కష్టపడి కట్టుకున్న ఇండ్లను కూల్చోద్దని బాధితులు వేడుకుంటున్నారు.. బిల్డర్లు, బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన మోసానికి పేదలు నష్టపోతున్నారని..చెరువుల బఫర్, ఎఫ్టీఎల్ జోన్ అనేది తెలియకుండానే పేదలు బిల్డర్ల వద్ద నుంచి ఆ ఇళ్లను కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బిల్డర్ల మోసానికి బలైపోయే పేదలను ఆదుకోవాలని హైడ్రా సూత్రపాయంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇళ్లు కోల్పోయిన పేదలకు బిల్డర్ల నుంచి పరిహారం ఇప్పించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్ కూడా ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని నేరుగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని భట్టి సూచించారట. ఈ మేరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా పై అరెస్టు వారెంట్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): షేక్ హసీనా పై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఐసీటీ ఆఫ్ బంగ్లాదేశ్ ఈ వారెంట్ ఇచ్చింది. 2024, నవంబర్ 18 లోపుగా ఆమెను అరెస్ట్ చేసి తమ ఎదుట హాజరుప ర్చాలని ఐసీటీ ఆఫ్ బంగ్లాదేశ్ ఆదేశించింది. హసీనాతో పాటు మరో 45 మందిపై కూడా ఈ వారెంట్ జారీ అయింది. వీరంతా హసీనా పార్టీకి చెందిన అవామీ లీగ్ నాయకులు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగారు. బంగ్లాదేశ్ నుంచి ఆమె నేరుగా ఢిల్లీకి వచ్చారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ దర్యాప్తు ప్రారంభించింది. హసీనాను బంగ్లాదేశ్ కు రప్పించాలని ప్రాసిక్యూషన్ ట్రైబ్యునల్ లో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. దీంతో ట్రైబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ మహమ్మద్ గోలం మోర్తుజా మజుందార్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారని చీఫ్ ప్రాసిక్యూటర్ మొహమ్మద్ తాజులు ఇస్లాం చెప్పారు. వీరిపై అరెస్టు వారెంట్లు జారీ చేయాలని కోరుతూ ప్రాసిక్యూషన్ ట్రిబ్యునల్ లో రెండు పిటిషన్లు దాఖలు చేయడంతో ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ మహ్మద్ గోలం మోర్తుజా మజుందార్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఈ ఆదేశాలు జారీ చేసిం దని చీఫ్ ప్రాసిక్యూటర్ మొహమ్మద్ తాజుల్ ఇస్లాం తెలిపారు.

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### – సిఎస్ శాంతి కుమారి



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ, శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ శాంతి కుమారి, గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బం దీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాల యం నుంచి డీజీపీ జితేం దర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీ సీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్..!



హైదరాబాద్, : తెలంగాణ మంత్రి మండలి సమావేశానికి తేదీ ఖరారైంది. ఈనెల 23వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది. హైడ్రాకు చట్టబద్ధత, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. ఇదిలా ఉండగా.. హైడ్రా కు ఫుల్ పవర్స్ వచ్చాయి. హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నించేవారికి ఆర్డినెన్స్ తో చెక్ పెట్టారు. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆర్డినెన్స్ కొనసాగింపుగా జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం హైడ్రాకు అధికారాలను బదాలయిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓఆర్ఆర్, హైడ్రా పరిధిలో మున్సిపల్ చట్టం ప్రకారం ప్రభుత్వం అధికారాలను బదాలయించింది. దీంతో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు, రోడ్లు, పార్కులు, జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను పరిరక్షించడానికి హైడ్రాకు పూర్తి అధికారాలు వచ్చాయి. ఫలితంగా ఇక నుంచి నోటీసులు జారీ చేయడం, మౌఖిక ఆదేశాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన భవనాలను కూల్చేయడానికి, సీజ్ చేయడానికి హైడ్రాకు పూర్తి అధికారాలు వచ్చాయని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## రాష్ట్రంలోని ఒక్కో మహిళకు రూ. 25,000 వేలు బాకీ పడ్డారు



హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీల అమలుపై మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కేసీఆర్ ఏటా ఇచ్చే బతుకమ్మ చీరలు కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి ఎందుకు బంద్ చేసిందన్న దానికి సమాధానం చెప్పకుండా మంత్రి సీతక్క పొంతన లేని వ్యాఖ్యలు చేయడం శోచనీయం అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. మా ప్రభుత్వం ఏటా రూ. 300 కోట్లతో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిందని ఒప్పుకున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు.. అయితే అంతకు మించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించినట్లు భ్రమలు కలిపించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అన్నారు. మహిళలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా.. ప్రచారం కోరుకోవడం ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు అలవాటుగా మారిందన్నారు. మహాలక్ష్మి పథకానికి ఈ రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న 93 లక్షల కుటుంబాలలో 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళను అర్హులుగా తీసుకున్నా.. 10 నెలలు గా నెలకు ? 2,500 చొప్పున 93 లక్షల మహిళలకు ఒక్కోక్కరికీ ?25,000 వేలు బాకీ పడ్డారు. అంటే మొత్తం రూ. 23,250 కోట్ల బకాయి.. మహాలక్ష్మి అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రూ. 3,325 కోట్ల లెక్క చెప్పి, చెల్లించాల్సిన రూ. 23,250 కోట్లు కప్పి పుచ్చారన్నారు. ఇది కాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులకు అదనంగా తులం బంగారం ఇస్తామని మాట తప్పారు. రూ. 500 గ్యాస్ పథకం, 200 యూనిట్ల గృహజోతిని కొందరికే పరిమితం చేశారు. హామీల అమలు విషయంలో చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అని విమర్శించారు. ఇక మహిళల గౌరవాన్ని నిలబెడుతున్నట్లు చెప్పిన మీ మాటలు అటుంచితే.. ముందు మహిళల ప్రాణాలు కాపాడాలని, శాంతి భద్రతలు నిర్వహించి వారి భద్రతకు భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడైనా ఉన్నాయా

మొన్న నియామక పత్రాలు ఇచ్చిన టీచర్ ఉద్యోగ నియామాకాల్లో ఒక జిల్లాలో 6వ ర్యాంక్ వచ్చిన బీసీ- డి అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదు, కానీ 42వ ర్యాంకు వచ్చిన ఓసీ అబ్బాయికి ఉద్యోగం వచ్చింది. అదే జిల్లాలో 61వ ర్యాంకు వచ్చిన ఎస్సీ అమ్మాయికి జాబ్ రాలేదు, 452 వ ర్యాంకు వచ్చిన ఓసీ అమ్మాయికి జాబ్ వచ్చింది. మరొక జిల్లాలో 70 వ ర్యాంక్ వచ్చిన రవళి బీసీ- బి అమ్మాయికి ఉద్యోగం రాలేదు, 180వ ర్యాంక్ వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. ఇంకో జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన బీసీ- డి అబ్బాయికి జాబ్ రాలేదు, కానీ 385 ర్యాంక్ వచ్చిన ఓసీ అబ్బాయికి జాబ్ వచ్చింది. రాష్ట్రంలోని 33 జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ఇవి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరిగిన అన్యాయానికి కొన్నిఉదాహరణలు మాత్రమే..! తెలంగాణ ప్రభుత్వం 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్స్ వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలకు ముఖ్యంగా బీసీ బిడ్డలకు రావలసిన 11 వందల ఉద్యోగాలు రాకుండా పోయాయి. కొత్త ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మొత్తం 30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తే, ఈడబ్ల్యూఎస్ పది శాతం రిజర్వేషన్ల వల్ల 3000 ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలు కోల్పో యారు. అంటే బీసీ బిడ్డల నోటికాడి కూడును అన్యాయంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పేర అగ్రకులాల పిల్లలకు కట్టబెట్టారు. ఈ నష్టానికి కారకులెవరు? ఈ విధానాన్ని తెచ్చిన పాలకులు దీనిని ఎలా సమర్థించుకుంటారు? ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడైనా ఉన్నాయా? ఏ దేశ రాజ్యాంగమైన ఇలాంటి విధానాన్ని అనుమతిస్తుందా? ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా?

### రిజర్వేషన్లు ఎవరికి ఇవ్వాలి?

తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు, సామాజికంగా వివక్షతకు గురి అయిన కులాలకు, విద్యాపరంగా, సామాజికంగా వెనుకబడిన కులాలకు రాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిందే రిజర్వేషన్ విధానం. నిజానికి రాజ్యాంగ రచనలోనే బీసీలకు అన్యా యం జరిగింది. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు రిజర్వేషన్లు ఆనాడే లభించాల్సింది. అంబేద్కర్ ఆ ప్రయత్నం చేసినప్పటికీ అగ్ర కులాలతో నిండిన రాజ్యాంగ సభ ఆ ప్రయత్నాలను అడ్డు కుంది. అందుకే రాబోయే ప్రభుత్వాలు ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం తగు చర్యలు తీసుకోవాలని రాజ్యాంగం పేర్కొంది. ఇందుకై 1950




నుంచి బీసీలు పోరాటం చేస్తే కాక కాళేశ్వర్ కమిషన్ వేసి, రిపోర్ట్ను కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. జనతా ప్రభుత్వం బీసీల స్థితిగతుల అధ్యాయనానికి మండల కమిషన్ను నియమించినప్పటికి రిపోర్టు ఇచ్చే నాటికి ప్రభుత్వం కూలిపోవడంతో ఆ రిపోర్టును అటకెక్కించారు. చివరకు వీపీ సింగ్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తే.. వీపీ సింగ్ ప్రభుత్వాన్ని కూల్చి వేశారు. ఇలా 40 సంవత్సరాలు పోరాడితే గానీ బీసీలకు రిజర్వేషన్లు రాలేదు. ఆ ఫలాలు ఇప్పుడిప్పుడే అందుకుంటున్న సమయంలో.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చింది బీజేపీ ప్రభుత్వం.

### సూపర్ న్యూమరీ పోస్టులేవి..?

నాడు బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించిన ఆ పార్టీయే ఏ రకమైన పోరాటం చెయ్యకపోయినా, కమిషన్ రిపోర్టు లేకపోయినా, ఏకపక్షంగా, మెజారిటీ ఉందని, రాజ్యాంగాన్ని సవరించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకవచ్చి ఇప్పుడిప్పుడే ఓపెన్ కేటగిరిలో పోటీ పడుతున్న బీసీ బిడ్డల నోట్లో మట్టి కొట్టింది. తాన తందాన అన్నట్లు బీసీ కమిషన్లు సూచించిన విధంగా బీసీ రిజర్వేషన్స్ పెంచమంటే 50 శాతం సీలింగ్ విధించిన న్యాయశాఖ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ ద్వారా 50 శాతం సీలింగ్ దాటిన రిజర్వేషన్లను సమర్థించడం విస్మయానికి గురిచేసింది. ఈడబ్ల్యూఎస్ అమలుకై విద్యా సంస్థల్లో ప్రత్యేకంగా 10 శాతం సీట్లను పెంచుతామని తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నష్టం జరగదని నమ్మబలికిన కేంద్రం ఎన్ని విద్యాసంస్థల్లో 10 శాతం సీట్లు పెంచింది? సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టిస్తాం అన్న కేంద్రం ఏ శాఖలో ఎన్ని పోస్టులు సృష్టించింది? ఈడబ్ల్యూఎస్ అమలు చేస్తున్న రాష్ట్రాలు ప్రత్యేక సీట్లు, సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించే అమలు చేస్తున్నాయా? మన రాష్ట్రంలో వైద్య విద్యాసంస్థలో ఏమి జరిగింది?

### ఇది ఆర్టికల్ 14కు విరుద్ధం!

ఆర్థిక ప్రాతిపదికన ఇచ్చినప్పుడు ఈడబ్ల్యూఎస్ ఓసిలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూడా వర్తింపజేసిన కొంత న్యాయంగా అనిపించేది. అలా కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తిస్తే ఈడబ్ల్యూఎస్ వర్తించదని ప్రత్యేక నిబంధన పెట్టి ఓసి పక్షపాతాన్ని చాటుకుంది. ఓసిలకే ఈ డబ్ల్యూ ఎస్ అన్నప్పుడు ఓపెన్ కేటగిరీ 50శాతంలో నుంచే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తీయాలి. కానీ మొత్తం 100%లో 10 శాతం తీయడం అంటే అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీల పోస్టులని లాగేసుకుని ఓసీలకు ఇచ్చినట్లు కాదా? ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఒక నిబంధన, అగ్ర వర్ణ కులాలకు ఒక నిబంధనా? ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్సీలకు రెండు లక్షల ఆదాయం, ఎస్టీలకు రెండు లక్షల ఆదాయం, బీసీలకు 3 లక్షల ఆదాయం ఉండేట్లు మాత్రమే ఆదాయం సర్టిఫికెట్స్ ఉండాలంటారు. అప్పుడే ఆయా సర్టిఫికెట్లు చెల్లుబాటు అవుతాయంటారు. అగ్రవర్ణ కులాలకు మాత్రం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ కోసం ఎనిమిది లక్షల ఆదాయం వరకు ఎందుకు అనుమతించారు. ఇది ఏ న్యాయ సూత్రాల ప్రకారం సమంజసం. ఇది ఆర్టికల్ 14కు విరుద్ధం కాదా?

### నష్టాన్ని ఎలా నివారించాలి?

ఈ రిజర్వేషన్లను ఉపయోగించుకొని నేటి వరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్ టికెట్లు జారీ చేశారా లేదా? అని నిగ్గు తేల్చాలి. అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారిని ఉద్యోగం నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి. ఆయా స్థానాల్లో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి లేదా ఈ రిజర్వేషన్లను 1 శాతానికి తగ్గించాలి. లేదా బీసీ రిజర్వేషన్లను పెంచాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్లను పెంచడం ద్వారా రిజర్వేషన్ల ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేసినట్లు అవుతుంది. అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలును నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలి.

## టీపీసీసీ అధ్యక్షుడితో గ్రూప్-1 అభ్యర్థుల భేటీ..!



**హైదరాబాద్, :** జీవో నంబర్ 29 రద్దు చేసి గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని గ్రూప్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. బుధవారం రాత్రి అశోక్ నగర్ లో ధర్నాకు దిగారు. గురువారం రోజు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలిచారు. దీంతో కొంత మంది గ్రూప్-1 అభ్యర్థుల బృందం మహేశ్ కుమార్ గౌడ్ తో సమావేశం అయ్యారు. తమ డిమాండ్లను వివరించారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని కోరారు.పాత జీవో 55 ప్రకారం పరీక్షల జరపాలన్నారు. పాత నోటిఫికేషన్?లో ఇచ్చిన 503 పోస్ట్ లల కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. పెంచిన 60 పోస్టుల్లో మాత్రమే కొత్తగా అప్లై చేసుకున్న వారికి అవకాశం కల్పించాలన్నారు. జీవో 29, రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని.. వాటిని పరిష్కరించి పరీక్షలు నిర్వహించాలని కోరారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలన్నారు. అభ్యర్థుల డిమాండ్లను మహేశ్ కుమార్ గౌడ్ విన్నారు. ఆయన దీనిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడే అవకాశం ఉంది. గ్రూప్-1 వాయిదా వేయాలని డిమాండ్ చేస్తు అభ్యర్థులు ఆందోళనకు దిగారు. అయితే వారని విడిచిపెట్టాలని మహేశ్ కుమార్ గౌడ్ పోలీసులను ఆదేశించారు. కొంత మంది గ్రూప్-1 అభ్యర్థులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. కాగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి టీజీపీఎస్సీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే వెబ్ సైట్ లో హాల్ టికెట్లను అందుబాటులోకి తెచ్చింది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్-1 మెయిన్స్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బీఆర్ఎస్ హయాంలో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ వచ్చింది. ప్రిలిమ్స్ కూడా జరిగాయి. అయితే పేపర్లు లీక్ కావడంతో గ్రూప్-1 రద్దు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరో 60 పోస్టులు పెంచి 563 పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 3.02 లక్షల మంది హాజరయ్యారు. వీరిలో 31,382 మంది మెయిన్స్ కు అర్హత సాధించారు. మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో తీసుకున్నారు.

## గ్రూపు 1 పోస్టుల భర్తీలో జీవో 29ని రద్దు చేయాలి



**హైదరాబాద్, :** తెలంగాణలో గ్రూపు 1 అభ్యర్థులు నిరసనలు తెలిపారు. పాత జీవో 55నే కొనసాగించాలని.. కొత్తగా తీసుకొచ్చిన జీవో 29తో మళ్లీ గ్రూపు 1 పరీక్ష రద్దు అయ్యే అవకాశం ఉంటుందని వెల్లడించారు నిరుద్యోగులు. ఇవాళ తెలంగాణ భవన్ కేటీఆర్ తో కలిసి సమస్యను వివరించారు. అలాగే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సమస్యను తెలిపారు. తాజాగా తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు. 95 శాతం కొలువులు మన బిడ్డలకే దక్కాలని మోడీ పై పోరాటం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. భారతదేశంలో ఎక్కడా జిల్లాకో మెడికల్ కళాశాల లేదు. తెలంగాణ లో మాత్రమే ఉంది. పోరాటాలు మనకు కొత్త కాదు. రాజకీయ ఉద్దంకులతోనే మన పార్టీ కొట్లాడింది. చిట్టినాయుడు మనకు ఓ లెక్క కాదు. గుంపు మేస్త్రీ అంటే కట్టేటోడు.. కానీ చిట్టినాయుడు కూల్చివేస్తాడని సంచలన వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. వందలాది మంది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మహత్యలు చేసుకున్నారు. నీళ్లల్లో సంపూర్ణ విజయం సాధించామని తెలిపారు. దశాబ్దాల ఘోస నల్గొండలో ఫ్లోరిసిస్ తగ్గించాం. కొత్తగా ఏర్పడిన తెలంగాణలో తలసరి ఆదాయం.. 14వ స్థానం. దిగిపోయే నాటికి తలసరి ఆదాయంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నామని గుర్తు చేశారు. నియామకాల విషయానికి కొస్తే.. గ్రూపు 1 పోస్టుల భర్తీలో జీవో 29ని రద్దు చేయాలి గ్రూపు 1 అర్హత సాధించిన వారు తెలంగాణ భవన్ కి వచ్చి కలిసారు. పదోతరగతి పాస్ అయితే 10వేలు.. డిగ్రీ పాస్ అయితే రూ.25వేలు ఇస్తానన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ధ్వజమెత్తారు.

## షేక్ హసీనాపై బంగ్లాదేశ్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ..



**న్యూఢిల్లీ,:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ పార్టీ అధినేత్రి షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌లోని ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆగస్టు నెలలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లలో అప్పటి ప్రధానిగా ఉన్న షేక్ హసీనా మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. షేక్ హసీనాతో పాటు అవామీ లీగ్ నేతలతో సహా 45 మందికి అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. వారెంట్లు కోరుతూ ప్రాసిక్యూషన్ రెండు పిటిషన్లను దాఖలు చేసింది. జస్టిస్ ఎండీ గోలం మోర్తుజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం అక్టోబర్ 17న అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. నవంబర్ 18 నాటికి హసీనా, ఇతరులను అరెస్ట్ చేసి ట్రిబ్యునల్ ముందు హాజరు పరచాలని చీఫ్ ప్రాసిక్యూటర్ ముహమ్మద్ తాజుల్ ఇస్లామ్ ధ్రువీకరించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటాకు సంబంధించి, బంగ్లాదేశ్ వ్యాప్తంగా హింసాత్మక నిరసనలు జరిగాయి. ఈ అల్లర్లలో 230 మందికి పైగా మరణించారు. నిరసనలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఆగస్టు 5న షేక్ హసీనా అక్కడి ఆర్మీ అల్టిమేటంతో భారత్ పారిపోయి వచ్చారు. నిరసనల్లో మరణాలకు హసీనాతో పాటు ఆమె సహాయకులు కారణమని న్యాయవాదులు వాదించారు. ఈ నేపథ్యంలోనే షేక్ హసీనాను విచారణకు తీసుకురావాలని కోర్టు ఆదేశించింది.

## అమరావతిలో ఆమ్రపాలి ఎంట్రీ-మరో ముగ్గురు ఐఏఎస్ ల రిపోర్టింగ్..!



**అమరావతి,:** ఇప్పటివరకూ తెలంగాణలో ఉన్న నలుగురు ఐఏఎస్ అధికారులు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖతో పాటు క్యాట్, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఇవాళ ఏపీ సచివాలయానికి వచ్చారు. అమరావతి సచివాలయానికి వచ్చిన నలుగురు తెలంగాణ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ, రోనాల్డ్ రాస్ .. ఇక్కడ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ కు రిపోర్ట్ చేశారు. వీరికి త్వరలో పోస్టింగ్ లు ఇచ్చే అవకాశం ఉంది. తాజాగా ఏపీ, తెలంగాణకు చెందిన మొత్తం 11 మంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు గతంలో రాష్ట్ర విభజన సందర్భంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన కేటాయింపుల మేరకు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోవాలని కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏపీలో పనిచేస్తున్న ఇద్దరు ఐఏఎస్ లు తెలంగాణకు, అలాగే తెలంగాణలో ఉన్న నలుగురు ఐఏఎస్ అధికారులు ఏపీకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే పలువురు ఐపీఎస్ అధికారులు కూడా రాష్ట్రాలు మారాల్సి వచ్చింది. కేంద్రం ఆదేశాలపై వీరిలో పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తమను ఇప్పుడు పనిచేస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే కేంద్రం ఆదేశాల తర్వాత కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన వీరికి నిరాశ తప్పలేదు. దీంతో తెలంగాణ హైకోర్టు కూడా అదే ఆదేశాలు పాటించాల్సిందేనని తేల్చిచెప్పేసింది. అసలు కేంద్రం చెప్పిన విధంగా రిపోర్ట్ చేసి ఆ తర్వాత తమ వద్దకు రావాలని కూడా హైకోర్టు సూచించింది. దీంతో వీరు కేంద్రం చెప్పినట్లుగానే రిపోర్టింగ్ చేస్తున్నారు.

# మంచి పుస్తకం కాదు.. మంచి మస్తకం కావాలి..




ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ముందు నారా లోకేష్ రెడ్ బుక్ యువగళంలోనూ ఎన్నికల ప్రచారంలోనూ తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. అయితే ఇప్పుడు అదే బుక్‌ని పాలనలో అమలు చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. తాజాగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి.. లోకేష్‌కి పోటీగా ఒక బుక్కు పెడతానంటు ప్రకటించారు.. కానీ అసలు విషయం ఏమిటంటే ఆయన పెట్టాల్సింది మంచి పుస్తకం కాదు.. తనకు మంచి మస్తకం ఉండటం అవసరమనే విషయాన్ని మర్చిపోతున్నారు.

### రెడ్ బుక్ అమలు..

నారా లోకేష్ తన పాదయాత్ర "యువగళం" విజయవంతంగా ముగించుకుని విజయనగరం పోలిపల్లి గ్రామంలో యువగళం విజయోత్సవ సభలో పాల్గొన్న సందర్భంలో యువగళం సభలో "రెడ్ బుక్" గురించి వివరణ ఇచ్చారు."ఈ 'రెడ్ బుక్' అనేది అన్ని ప్రభుత్వ అధికారులను ట్రాక్ చేయడం, ముఖ్యంగా వైసీపీ ఆదేశానుసారం వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై, నకిలీ కేసులు పెట్టి, చట్టాన్ని అక్రమంగా అమలు చేసే చర్యలతో టీడీపీ క్యాడర్‌ను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై అయా శాఖల విచారణ జరపడానికి, పాలనా పరమైన సంస్కరణలు చేపట్టటానికి మాత్రమే అని ఇది ప్రతీకార చర్యల కోసం కాదని వివరణ ఇచ్చారు. వైసీపీ కొంత కాలంగా రెడ్ బుక్ గురించి చేస్తున్న వ్యాఖ్యలకు క్లారిటీ ఇచ్చారు. అధికారంలో ఉన్న సమయంలో భూములు దోచేసిన వారిని వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు. రెడ్ బుక్‌లో తప్పులు చేసిన వారి పేర్లు ఉన్నాయని.. వారికి శిక్ష పడేలా చేయటం ఖాయమని స్పష్టం చేసారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని వదిలేది లేదని చెప్పడం జరిగింది. రెడ్ బుక్ విషయంలో ఊరూరూ వెళ్లి మాట్లాడతానని వివరించారు. దీనిపై ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. దానికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. అందుకే ఎన్నికల్లో ప్రజలు మాకు మంచి తీర్పుఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన కొన్ని అంశాలపై యాక్షన్ తప్పదన్నారు. ముఖ్యంగా శాండ్, ల్యాండ్, మైన్స్, లిక్కర్ అధికారులను పావులుగా వాడుకొన్నారు. కొత్త ప్రభుత్వ విచారణలో ఇలాంటి ఎన్నోవిషయాలు తేటలెల్లమయ్యాయి.

### మార్పు కోసమే మంచి పుస్తకం కావాలి..

పుస్తకం హస్త భూషణం అన్నారు. అనాడు స్వాతంత్ర్య సమరంలో ప్రజలను ఉత్తేజితులను చేయటంకోసం తమ ప్రసంగంలోని ఆంశాలని పొందు పరుచుకోవటానికి అనాడు నాయ కులు బుక్ వాడేవారు. నేడు నాయకులు సైతం బుక్‌కో రంగు అద్ది రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. అది వారికి హస్తభూషణంలా కాకుండా దూషణ నిఘంటువుగా మారిపోయింది. అదే రాజకీయ రచ్చకు దారితీసింది. ప్రతి పేజీలో పగ ప్రతీకారాన్ని వారి నుడికారంగా ఉపయోగించారు. హుందాతనాన్ని మరిచి అనైతికంగా, అమర్యాదగా సభ్య సమాజం గర్హించే విధంగా ప్రవర్తించడం వల్లే అధికారాన్ని కోల్పోయారు. నమ్మినవారే అధినేతకు వెన్నుపోటు పొడిచారు. కోటరీ నమ్ముకున్నందుకే 11 స్థానాలకు పరిమితం కావాల్సిన పరిస్థితి. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఏపీలో జరుగుతున్న పరిణామాలపై ఢిల్లీలో ధర్నా చేసినా స్పందన నామమాత్రమే. ఈ వ్యూహం ఫలితాన్ని ఇవ్వలేదు సరికదా... పరిపక్వత లేని రాజకీయ వ్యూహంగా విశ్లేషకులు దీనిని అభివర్ణించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని ఆ కష్టాల నుంచే నాయకుడు అనేవారు పుడతారని మనం కూడా గుడ్ బుక్ పెడదామని కార్యకర్తలను ఉద్దేశించే తెలియజేశారు. గుడ్ బుక్ పేరుతో రాసుకోవడం మొదలు పెట్టామని, పార్టీ కోసం కష్టపడే వారి పేర్లను కచ్చితంగా అందులో ఉంచుతామని తెలియజేశారు. వారికి తప్పకుండా మంచి అవకాశాలు రాబోయే రోజుల్లో ఉంటాయని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తెలియజేయటం వైసీపీ పార్టీ సంస్థాగత సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తేటతెల్లమౌతోంది. ఇది శుభ పరిణామం. ఈ నేపథ్యంలో జగన్ చేసిన ప్రకటనను పరిశీలిస్తే తానే స్వయంగా పార్టీని పటిష్టపరచాలన్న సంకేతం కనబడుతుంది.

### కోటరీకి అందలం..కార్యకర్తలకు దూరం...!

అయితే పార్టీ నిర్మాణానికి ఒక సలహాదారుడిని నియమించుకోవడం ఒకింత ఆశ్చర్యం కలిగిస్తోంది. ఓటమిపై ఆత్మ విమర్శ చేసుకుని, గుణపాఠాలు నేర్చుకుంటే ఏ సలహాదారుడు అవసరం లేదనే మాట వినిపిస్తోంది. ఇప్పటికీ జగన్‌ను సామాన్యులు కలవడానికి ఇబ్బందే. ఆయన కలవడానికి అపాయింట్‌మెంట్ లేకున్నా ఫర్వాలేదనే పరిస్థితి రావాలి. జగన్ చుట్టూ ఉన్న కోటరీనే ఆయనకు నష్టం కలిగిస్తున్నారనే అభిప్రాయం జనంలో బలంగా ఉంది. జగన్ ఒక మాస్ లీడర్ అని, ఆయన్ను జనంతో మమేకం కానివ్వకపోతే తీవ్రంగా నష్టం కలిగించిన వారవుతారనే ఆగ్రహం కార్యకర్తల నుంచి వ్యక్తమవుతోంది. ఇందుకు ప్రధానంగా వైసీపీలో సమన్వయ లోపం కనిపిస్తోంది. జగన్‌ను కోరుకుంటున్న నాయకులు ఆయనకు దూరమవుతున్నారు. జగన్ కలవాలని కోరుకుంటున్న కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులకు ఆయన దూరంగా ఉన్నారు. ఇద్దర్నీ కలిపే వ్యవస్థ ఏర్పడేంత వరకూ వైసీపీకి మంచి రోజులు లేనట్టే. గతంలోని తప్పిదాలను సరిజేసి ప్రతి పక్షనేతగా హుందాతనాన్ని పాటించి సకారత్మమైన విమర్శలు చెయ్యాలి. సంఖ్య ముఖ్యం కాదు, ప్రతిపక్షంగా శాసనసభలో చర్చల్లో పాల్గొనాలి. ఇప్పుడే కుదురుకుంటున్న ప్రభుత్వం తీరును పరిశీలించి తగిన సమయం లో స్పందించాలి. ఇప్పుడే హామీల అమలుపై వ్యాఖ్యలు, విమర్శలు చేయటం వల్ల పార్టీకి ఉపయోగంలేదు. సంస్థాగత మార్పులు బాధ్యతాయుతమైన నాయకులను ఎంపిక చేసుకుని. కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ స్థానికసంస్థల ఎన్నికలపై దృష్టి సారించి పెద్ద నాయకుల నుంచి కార్యకర్త వరకు వలసలు పోకుండా కాపాడుకుంటేనే జగన్‌కి మనుగడ.

# మంటల్లో మధ్య ప్రాచ్యం!



మధ్య ప్రాచ్యంలో ఎప్పుడేమౌతుందో తెలియదు. ఇజ్రాయిల్, దానికి నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న 'అపర మానవాతా వాద' పశ్చిమ దేశాలు ఇంకా ఎన్ని ప్రాణాలు బలిగొంటాయో, ఎంత మంది పసిపిల్లల రక్తం తాగుతాయో చెప్పలేము. అక్టోబరు ఒకటవ తేదీన ఇరాన్ జరిపిన క్షిపణిదాడుల్లో భారీగా నష్టపోయినట్లు భావిస్తున్న ఇజ్రాయిల్ ప్రతీకార చర్యలకు పాల్పడతామని ప్రకటించింది. ఇరాన్ మిలిటరీ స్థావరాలతో పాటు దాని చమురు, అణుకేంద్రాలపై దాడులకు దిగుతా మన్నది. అయితే మూడు వారాలు కావస్తున్నా అదేమీ జరగలేదంటే దాని అర్ధం తోకముడిచి నట్లు కాదు. ఇరాన్, హిజ బుల్లా దాడుల తరువాత ఇప్పటి వరకు రక్షణగా ఉందని చెబుతున్న ఉక్కు పైకప్పు లేదా క్షిపణి నిరోధక వ్యవస్థలకు ఉన్న పరిమితులు అర్ధమయ్యాయి. దాంతో అమెరికా స్వయంగా రంగంలోకి దిగింది. అత్యా ధునిక థాడ్ క్షిపణి రక్షణ వ్యవస్థలను ఇజ్రాయిల్కు తరలిస్తామని వాటిని తమ సైనికులే నిర్వహిస్తారని ప్రకటించింది. అవి దారి మధ్యలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవేకాదు ఇంకా అనేక ఆధునిక ఆయుధాలను మధ్యప్రాచ్యానికి తరలిస్తున్నారు. ఇప్పటికే మధ్యధరా సముద్రం, ఎర్రసముద్ర ప్రాంతంలోని తమ నౌకాదళాన్ని అమెరికా అప్రమత్తం గావించింది. భారీ ఎత్తున ఆయుధాలు సమకూర్చుకొనేందుకు, వ్యూహాలు పన్నేందుకు అవసరమైన వ్యవధి కోసమే ఇజ్రాయిల్ ప్రతిదాడులు ఆలస్యం అయినట్లు చెప్పవచ్చు. ఇంతే కాదు మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం ఇరాన్ ఇంధన, అణుకేంద్రాల మీద దాడులు జరిపితే అది పూర్తిస్థాయి ప్రాంతీయ యుద్ధానికి దారితీయవచ్చని జో బైడెన్ వద్దని వారించినట్లు, నెతన్యాహు సరే అన్నట్లు చెబుతున్నారు. ఇది కూడా నమ్మశక్యం కాదు.ఇరాన్ నాతంజ్ అణుకేంద్రంపై దాడికి బైడెన్ అంగీకరించినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్ వెనక్కు తగ్గినట్లు వాషింగ్టన్ పోస్టు రాసింది. ఇదంతా చూస్తుంటే జనాన్ని గందరగోళపరిచేందుకు ఆడుతున్న ఒక నాటకంగా కనిపిస్తోంది. నవంబరు ఐదవ తేదీన జరిగే అమెరికా ఎన్నికల వరకు అలాంటిదాడులు చేయ వద్దని బైడెన్ కోరినట్లు కూడా చెబుతున్నారు. ఉద్రిక్తతలు, యుద్ధ సమయంలో వాస్తవాల కంటే కుట్ర సిద్ధాంతాలు, ప్రచారదాడి కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. మరోవైపున గాజాలో మారణకాండ కొనసాగుతూనే ఉంది. లెబనాన్ దక్షిణ ప్రాంతంపై ఇజ్రాయిల్ దాడులు, ఆక్రమణ కొనసాగుతూనే ఉంది. వీటన్నింటినీ చూస్తే బలాబలాలను సమీక్షించుకొనేందుకు, మరిన్ని మారణాయుధాలను సమకూర్చుకొనేందుకు ఇజ్రాయిల్ పూనుకున్నట్లు కూడా చెప్పవచ్చు. అందుకే మధ్య ప్రాచ్యంలో ఎప్పుడేం జరిగేదీ ఎవరూ చెప్పలేని స్థితి. ప్రస్తుతం ఇజ్రాయిల్ను వ్యతిరేకిస్తున్న ఎమెన్లోని హౌతీల దాడులు ఎర్ర సముద్ర ప్రాంతలో నౌకల రవాణా మీద తీవ్ర ప్రభావం చూపుతూ ఆఫ్రికా ఖండంలోని గుడ్ హోప్ అగ్రం గుండా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్ గనుక యుద్ధంలోకి దిగితే ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, యుఏయి, ఓమన్లను తాకుతూ ఓమన్-ఇరాన్ మధ్య అరేబియా సముద్రంతో కలిసే పర్షియన్ గల్ఫ్ లేదా హోర్ముజ్ జలసంధి దిగ్బంధనమైతే, నౌకలు ముఖ్యంగా ప్రపంచంలో రోజూ జరిగే చమురు రవాణాలో 21శాతానికి తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని భయపడుతున్నారు. రోజుకు రెండు కోట్ల పదిలక్షల పీపాల ముడిచమురు ఆసియా ఖండ దేశాలకు సరఫరా అవుతున్నది. ఒక నెల రోజుల పాటు రవాణా స్తంభించినా చమురు ధరలు అనూహ్యంగా పెరుగుతాయి. దీనిగుండానే కతార్ ఎల్ఎన్జి పైప్లైన్ కూడా నడుస్తున్నది. అందువల్ల గ్యాస్ ధరలు కూడా ఆకాశాన్నంటవచ్చు. అదే గనుక జరిగితే ప్రస్తుతం 75డాలర్లకు అటూ ఇటూగా ఉన్న ముడి చమురు ధర 300డాలర్లకు పెరగవచ్చని కొందరు అంచనా వేశారు. ఇది అతిశయోక్తిగా కనిపించినా 2008 సంక్షోభనాటి 150డాలర్లయినా మనవంటి ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమవుతాయి. ప్రపంచ యుద్ధంతో నిమిత్తం లేకుండానే అంతటి తీవ్రనష్టం, ఈతి బాధలు తలెత్తుతాయి. ఇలా జరగకూడదని అందరూ కోరుకుంటున్నారు. అయితే అనూహ్యంగా జరిగితే మాత్రం దీనికి ఇజ్రాయిల్ దానికి మద్దతుదారులుగా ఉన్న అమెరికా, ఇతర పశ్చిమదేశాలే కారణం అవుతాయి. లెబనాన్లోని శాంతి పరిరక్షక దళ కేంద్రం మీద దాడి ద్వారా ఐరాసను కూడా వదిలేది లేదని ఇజ్రాయిల్ చెప్పకనే చెప్పింది. దానికి అంత కండకావరం ఎక్కిందంటే అమెరికా, ఇతర పశ్చిమదేశాలు దానికి అండగా ఉండటమే కారణం. అందుకే ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో పాటు అమెరికా కుట్రలను కూడా యావత్ సమాజం ఎలుగెత్తి ఖండించాలి.

# మరో మహా యుద్ధం!



మరో ఎన్నికల సమరానికి తెర లేచింది. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తర్వాత దేశంలో అత్యధికంగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 13న, మొత్తం 81 స్థానాలున్న జార?ండ్‌కు నవంబర్ 13, 20లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఈ ఏడాది ప్రథమార్ధంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినా, సొంతకాళ్ళపై సర్కారు నడపలేని పరిస్థితి. కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి ఇది కొంత ఊపు తెచ్చినా, తాజా హర్యానా ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీ ముచ్చటగా మూడోసారి గద్దెనెక్కడంతో బ్రేకులు పడ్డాయి. ఇక, ఇప్పుడీ మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలతో ఎన్నికల గోదాలో ఈ ఏడాది ఆఖరి పంచ్ ఏ పార్టీది అవుతుందన్నది తేలనుంది. దేశానికి వాణిజ్య కూడలి లాంటి కీలకమైన మహారాష్ట్రలో బీజేపీ సారథ్య మహాయుతి కూటమికీ, శివసేన (ఉద్ధవ్ బాల్‌ఠాక్రే) – జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ – శరద్‌పవార్) – కాంగ్రెస్‌ల మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికీ మధ్య పోరు రసవత్తరమే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 48 స్థానాలకు 41 గెలిచిన బీజేపీ – సేన కూటమి, 2024లో 17కే పరిమితమైంది. ఇంత దెబ్బ తగిలినా, కొన్ని నెలలుగా సంక్షేమ పథకాలు, హైవేలపై టోల్ ఫీ రద్దు లాంటి చర్యలతో మహాయుతి, సీఎం ఏక్‌నాథ్ శిండే రాష్ట్రంలో మళ్ళీ అధికారం నిలుపుకోవాలని చూస్తున్నారు. అయితే, రెండేళ్ళలో రెండు పార్టీలను చీల్చి అనైతిక కూటమితో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేశారనే ప్రజా భావన, అధికారపక్ష వ్యతిరేకత, నిరుద్యోగం, ప్రాంతాల మధ్య అభివృద్ధిలో అంతరాలు ప్రతిపక్షానికే అనుకూలిస్తాయని ఓ అంచనా. ఇక, స్థానిక పార్టీలైన శివసేన, ఎన్సీపీలు రెండుగా చీలాక ఎవరి సత్తా ఏమిటో నిరూపించుకొనేందుకు ఈ అసెంబ్లీ పోరు సిసలైన క్షేత్రస్థాయి పరీక్ష కానుంది. హర్యానాతో బీజేపీ పుంజుకుంటే, ప్రతిపక్ష కూటమిలో ఎక్కువ సీట్లు కోరి పెద్దన్న పాత్ర పోషించాలనుకున్న కాంగ్రెస్ వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి. మోదీ, అమిత్‌షాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యటిస్తున్న నేపథ్యంలో... విపక్ష కూటమి విభేదాలు మరిచి, సీట్ల సర్దుబాటులో పట్టువిడుపులు చూపి, తమ వ్యూహానికి పదును పెట్టుకోకుంటే చిక్కులు తప్పవు. జార?ండ్ అసెంబ్లీకి జేఎంఎంతో కలసి కూటమిగా పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. సీట్ల సర్దుబాటుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, ఇప్పటి దాకా చేసిన అభివృద్ధి పనులు తమను గెలిపిస్తాయని కూటమి నేతలు భావిస్తున్నారు. రెండు విడతల్లో జరగనున్న జార?ండ్ ఎన్నికలు ఆసక్తికరమైనవి. వాజ్‌పేయి హయాంలో 2000లో రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి జార?ండ్‌లో జేఎంఎం అయిదేళ్ళ పూర్తి కాలం అధికారంలో కొనసాగడం ఇదే తొలిసారి. గతంలో ఆ పార్టీ అనేక పర్యాయాలు అధికారంలోకి వచ్చినా, ప్రతిసారీ మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఊపును రాష్ట్రంలో కొనసాగించాలని 'ఇండియా' కూటమి ఉబలాటపడుతుంటే, హర్యానా ఫలితాల ఉత్సాహంతో ఈ గిరిజన రాష్ట్రంలో సరికొత్త సామాజిక సమీకరణాల ఆసరాగా అధికారంలోకి రావాలని బీజేపీ కూటమి భావిస్తోంది. ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ఈ దక్షిణ బిహార్ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలంటూ ఒకప్పుడు హేమంత్ తండ్రి, జేఎంఎం అధినేత శిబూ సోరెన్ ఉద్యమం చేసి, విజయం సాధించారు. ఆనాటి నుంచి గిరిజన ఓటర్లు ఆ పార్టీకి రాజకీయ అండ. హేమంత్, ఆయన కూటమి ఆ గిరిజన ఓటుబ్యాంకును నమ్ముకున్నారు. దానికి తోడు అక్రమ ఆస్తుల కేసులో హేమంత్ అరెస్ట్ వ్యవహారాన్ని చూపి, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల ఆత్మగౌరవ అంశాన్ని లేవనెత్తాలని జేఎంఎం ప్రయత్నం. సంథాల్ పరగణా లాంటి మారుమూల ప్రాంతాల్లో ఆ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటే, పట్టణ ప్రాంతాల్లో బీజేపీతో ఢీ అంటే ఢీ అనడానికి కాంగ్రెస్ సత్తా ఉపకరిస్తుందని ఆలోచన. ఇక, రాష్ట్రానికి తొలి సీఎం అయిన గిరిజనుడు బాబూలాల్ మరాండీ ప్రతిపక్ష నేతగా తమ వెంట ఉండడం బీజేపీకి కలిసొచ్చే అంశం. 2015 – 2020 మధ్య గిరిజనేతర నాయకత్వంతో ప్రయోగాలు చేసి దెబ్బతిన్న కాషాయపార్టీ పాఠాలు నేర్చుకుంది. ఈసారి స్థానిక వర్గాలతో వ్యూహాత్మక సర్దు బాట్లకు దిగింది. ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్‌తో జట్టు కట్టి కుర్మీ ఓట్లపై కన్నేసింది. మాజీ సీఎం చంపాయ్ సోరెన్‌ను పార్టీలోకి తీసుకొని గిరిజన ప్రాంతాల్లోకి చొచ్చుకుపోవాలని చూస్తోంది. వెరసి, జార?ండ్ ఎన్నికలు సైతం ఆసక్తికరంగా మారాయి. పార్టీల వ్యూహాలు అటుంచితే, ఈవీఎంలపై వివాదం, ఈసీ వ్యవహార శైలిపై అనుమానాలకు మాత్రం ఇప్పటికీ స్పష్టమైన సమాధానాలు లేవు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 4 విడతల పోలింగ్‌కు సవాలక్ష కారణాలు చెప్పిన ఈసీ ఎక్కువ స్థానాలుండే అసెంబ్లీకి మాత్రం ఒకే విడత పోలింగ్ జరపడం విచిత్రమే. అలాగే, జార?ండ్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం ప్రకటించనున్నారని అస్సాం సీఎం హేమంత్ బిశ్వశర్మ ముందే ఎలా చెప్పగలిగారన్నదీ ప్రశ్నార్థకమే. ఇలాంటి వాటి వల్లే ఎన్నికల సంఘం స్వతంత్రత, పని తీరుపై ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. పోలింగ్ శాతం నుంచి ఫలితాల ప్రకటనపైనా విమర్శలెదుర్కొంటున్న ఈసీ ఇకనైనా పారదర్శకత పెంచుకోవాలి. తన నిజాయతీని నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యంపై నమ్మకం మిగులు తుంది. ఎందుకంటే, ఈ కీలక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు... వచ్చే ఏడాదికి దిక్సూచి కానున్నాయి. వెంటనే వచ్చే ఢిల్లీ, ఆ పైన జరిగే బీహార్ ఎన్నికలకు భూమికను కూడా సిద్ధం చేస్తాయి.


# కశ్మీర్‌లో అర్ధ సూర్యోదయం




అసెంబ్లీ ఎన్నికలతో కశ్మీర్‌లో అర్ధ సూర్యోదయం జరిగింది. మనకు అర్ధ చంద్రోదయం అనే పద ప్రయోగం ఉంది గాని అర్ధ సూర్యోదయ ప్రయోగం ఇంత వరకు లేదు. ఈ పదం ఉబుసుపోకకో, సంచలనానికో ఉపయోగిస్తున్నది కాదు. అందుకు తగిన అర్థం ఉంది. అక్కడే పది సంవత్సరాల సుదీర్ఘ వ్యవధి తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగి ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోగలిగారు. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం మొదటి ఎన్నికలు 195152లో జరిగిన నాటి నుంచి, ఏ రాష్ట్రంలోనైనా పదేళ్లు కాదు కదా అయిదేళ్లయినా జరగకపోవటం ఇదే మొదటిసారి. అందుకు కారణాలు ఏమిటి, బాధ్యులెవరన్నది పక్కన ఉంచితే, ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో, అందులోనూ మొత్తం ప్రపంచంలోనే అతి పెద్దదని గర్వంగా చాటుకునే వ్యవస్థలో ఇదొక పెద్ద విషాదమన్నది కశ్మీర్ ప్రజల భావన. ఇటువంటి పరిస్థితులలో అక్కడ ఎన్నికలు జరగడం వాస్తవానికి పూర్తి సూర్యోదయం కావాలి. కాని యథాతథంగా ఎన్నికలు జరగటమే సూర్యోదయం కాగా, దానిని అర్ధ సూర్యోదయమని మాత్రమే అనడానికి గల కారణం ఏమిటి? గెలిచిందెవరు, ఓడిందెవరు అనేది ప్రధానం కాదు. బిజెపి గెలవటమనే ప్రసక్తి లేదని ముందే తెలిసిన విషయం. తను జమ్మూ ప్రాంతంలో ఎప్పటి వలెనే అత్యధిక స్థానాలు గెలిచినా, కశ్మీర్ లోయలో తమకు తోడు రాగల మెహబూబా ముఫ్తీ నాయకత్వంలోని పిడిపి తగినన్ని సీట్లు తెచ్చుకున్నట్లయితే, లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసే అయిదుగురు ఎంఎల్ఎలతో కలిపి అధికారానికి రావచ్చుననే అంచనాలు మొదట ఉండిన మాట నిజం. కాని, మెహబూబా చాలా వెనుకబడిపోయినట్లు ప్రచారం మధ్యలోనే తేలిపోవడంతో వారి ఆశలు కూడా తేలిపోయాయి. అదే విధంగా, ఫరూఖ్ అబ్దుల్లా నాయకత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి పూర్తి ఆధిక్యత రాని పక్షంలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసే వారితో చిక్కులు కల్పించవచ్చుననే ఆలోచనలు సైతం నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి 90లో 49 లభించడంతో భంగపడిపోయాయి. ఈ విధమైన సీట్లు, ఓట్ల వివరాలును తర్వాత చూద్దాము. ప్రస్తుతానికి వస్తే, పదేళ్ల వ్యవధి తర్వాత ఎన్నికలు జరగడం, సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడనుండటం, బిజెపి వ్యూహం మొత్తంగా విఫలం కావటం అనే మూడూ కలిసి కూడా, ఒక వైపు ఆహ్వానించదగినవి అవుతూనే, మరొక వైపు అర్ధ సూర్యోదయంగా మిగులుతున్నాయి. ఎందుకంటే, జమ్మూకశ్మీర్‌ను అక్కడి రాజ్యాంగ సభ ఒక తీర్మానం ద్వారా భారత యూనియన్‌లో 1954లో విలీనం చేసినప్పటి నుంచి, 1987 ఎన్నికలలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ సాగించిన అక్షరాలా అరాచకం వరకు 33 సంవత్సరాల పాటు కశ్మీర్ ప్రజలకు ఏ పార్టీ పరిపాలించినా అంతా అస్తవ్యస్తమే. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లు విడిగా పాలించినా, కూటమిగానైనా, పీకలలోతు అవినీతిలో కూరుకుని, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. జమ్మూకు పరిమితమైన బిజెపి తన వంతు అవినీతి పాత్రను తాను పోషించింది. ఈ విధమైన 33 సంవత్సరాల అస్తవ్యస్తత చివరలో 1987 నాటి ఎన్నికల అరాచయం ఆ రాష్ట్రాన్ని, యావత్ సమాజాన్ని కూడా విషాద స్థితి నుంచి విషమ స్థితిలోకి నెట్టాయి. 1989 నుంచి మొదలైన మిలిటెన్సీ, రెండు తరాల పాటు యువకులను మిలిటెంట్లుగా మార్చి మొత్తం సమాజాన్ని బీభత్సంగా చేసివేసింది. నిజానికి, బయటి భారతంలోని వారికి అంతగా తెలియదు గాని, కశ్మీర్‌ది ఒక గొప్ప జ్ఞానమయమైన సంస్కృతి, సమాజం. ఇది సందర్భం కానందున అందులోకి వెళ్లలేము గాని, ఆ రాష్ట్రం దశాబ్దాల పాటు ఆ విధంగా కల్లోలమయం కావటానికి మొదటి దోషులు నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కాగా, తర్వాతది బిజెపి. నేను ఒక జర్నలిస్టుగా స్వయంగా ఆ రాష్ట్రానికి మూడు సార్లు వెళ్లి, ప్రతి ఒక్క జిల్లాను సందర్శించి, నాయకులు, అధికారుల నుంచి మొదలుకొని సామాన్యులు, మిలిటెంట్ల వరకు అందరితో మాట్లాడిన మీదట రాస్తున్న మాట ఇది. ఈ నేపథ్యాన్నంతా దృష్టిలో ఉంచుకుంటూ ప్రస్తుత ఎన్నికల గురించి అంటున్నది, ఇన్నిన్ని దశాబ్దాల పాటు ఇంతింత కల్లోలానికి గురైన కశ్మీర్ సమాజం ఇప్పటికీ కొత్త శక్తులను సృష్టించుకోలేదు. ఆ ప్రజల పట్ల, ఆ సమాజం పట్ల, అభివృద్ధి నిబద్ధతతో, సంక్షేమ నిబద్ధతతో, విలువల నిబద్ధతతో పని చేసి ఆ రాష్ట్రాన్ని భవిష్యత్తు వైపు తీసుకు వెళ్లగల కొత్త రాజకీయ శక్తులను, తరాన్ని, పార్టీలను ముందుకు తెచ్చి నిలబెట్టుకోలేకపోయింది. అన్నీ అవే పార్టీలు, అదే నాయకులు. తమను మొదటి నుంచి పీడించి, వేధించి, అభివృద్ధి లేమితో వెనుకకు తోసి, అవినీతితో దోచుకున్న వారే. రానున్న కాలంలోనైనా తమ తీరును మార్చుకోగల లక్షణాలను ఎంత మాత్రం ప్రదర్శించని వారే. కేవలం అధికార దాహంతో పరితపిస్తున్న వారే. అటువంటప్పుడు దీనిని పూర్ణ సూర్యోదయమని అనగలమా? యథాతథంగా ఎన్నికల ఫలితాల గురించి కొంత చెప్పుకుని, రాగల కాలంలో జరగవలసిందేమిటి, జరగగల అవకాశమున్నదేమిటో తర్వాత చూద్దాము. ఫలితాలలో ప్రధానంగా పేర్కొనవలసినవి కొన్నున్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్ బలమైన పార్టీ, బిజెపికి స్పష్టమైన విధంగా వ్యతిరేకంగా నిలవటం, కాంగ్రెస్‌తో, సిపిఎంతో పొత్తు కుదుర్చుకోవటం, ఆర్టికల్ 370 పునరుద్ధరణ గురించి మాట్లాడకున్నా (ఇపుడు ఏ పార్టీ కూడా అది అడగటం లేదు) ప్రస్తుత కేంద్ర పాలిత ప్రాంత (యూనియన్ టెర్రిటరీ) స్థాయి నుంచి పూర్తి హోదా గల రాష్ట్రంగా మార్చాలన్న డిమాండ్‌తో (ఇది ప్రజల ఆత్మగౌరవ సమస్యగా మారింది) ముందుకు రావటం, మెహబూబా పార్టీకి బిజెపికి సన్నిహితమనే ముద్ర ఉండటం అన్నవి నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి అనుకూలంగా మారాయన్నది మొదటి ముఖ్యమైన విషయం. పదేళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతూ తమకు తిరిగి ఊపిరి పీల్చుకునే అవకాశం లభించినట్లు భావించిన ప్రజలు శాంతియుతంగా పెద్ద ఎత్తున పోలింగ్‌కు వెళ్లారన్నది రెండవ విషయం. యథాతథంగా పోలింగ్ శాతం 2014 కన్న రెండు అంకెలు తగ్గి ఉండవచ్చుగాక. కాని, మిలిటెన్సీకి పేరుబడిన ఉత్తర కశ్మీర్‌లోని సోపోర్, బారాముల్లా జిల్లాలలో పోలింగ్ గత 30 ఏళ్లలోనే ఎప్పుడూ లేనంతగా జరగడం గమనించదగ్గ విశేషం. మూడవది, ఇంత హడావుడి చేసి నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్నా, రాహుల్ గాంధీ యాత్రలు జరిపినా, కాంగ్రెస్ సీట్లు పోయిన సారి ఉండిన 12 నుంచి ఆరుకు తగ్గాయి. నాల్గవది, బిజెపి సీట్లు కొంత పెరిగాయి గాని వారికి సంప్రదాయికంగా పెట్టని కోట అయిన జమ్మూలోనే. అక్కడ వారు కాంగ్రెస్ ఓట్లను మరింత ఆకర్షించగా, కశ్మీర్ లోయలో పిడిపి ఓట్లను నేషనల్ కాన్ఫరెన్స్ భారీగా సంపాదించుకుంది. మొత్తం మీద, తమ ముందున్న పరిస్థితులలో, పైన అనుకున్నట్లు కొత్త శక్తులేవీ ఆవిర్భవించనందున, ప్రజలకు నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఎన్నుకోదగినదిగా కన్పించింది. వాస్తవానికి వారికి ఈ రెండు పార్టీల పట్ల విశ్వాసమేమీ లేదు. సన్నిహిత సహచరులకు, ఆశ్రిత గణాలకు తప్ప. అందుకు కారణం వారి గత పాలనలోని అనుభవాలు. కాని ప్రస్తుత పరిస్థితులలో అంతకన్న ప్రత్యామ్నాయం లేదు. ఇవన్నీ అక్కడి సామాన్యులు స్వయంగా చెప్పే మాటలు. అందువల్ల వారి రాగల అయిదేళ్లలో పరిపాలన ఏ విధంగా ఉండగలదోనని ఆశానిరాశల మధ్య ఊగిసలాడుతూ ఎదురు చూస్తుండగలరు. లద్దాఖ్ యు.టి గానే కొనసాగినా జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇవ్వగలమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించినందున అదెప్పుడు జరగగలదన్నది ఒక ప్రశ్న అవుతుంది. ఆర్టికల్ 370 రద్దయి ఆ రాష్ట్రంలో బయటి వారి ఆస్తుల కొనుగోలు, ఉద్యోగ నియామకాలు మొదలైపోయినందున ఈ పరిణామాలు మును ముందు ఏ విధంగా సాగి ప్రజలపై, యువకులపై ఎటువంటి ప్రభావాలు సృష్టించవచ్చునన్నది మరొక ప్రశ్న. పూర్తి రాష్ట్ర స్థాయి లభించినా అక్కడి ప్రభుత్వం వీటినేమైనా నియంత్రించగలదో లేదో తెలియదు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా సహకరించి కశ్మీర్‌ను తక్కిన రాష్ట్రాలతో సమాన స్థాయి అభివృద్ధికి తీసుకు పోగలమని ప్రధాని మోడీ పలు మార్లు ఇచ్చిన హామీలు ఏమేరకు నెరవేరగలవన్నది ఒక కీలకమైన విషయంగా మారుతుంది. ఆయన నిజంగా ఆ పని చేస్తారా లేక ముస్లిం మెజారిటీ ప్రాంతం తమ పార్టీని తిరస్కరించినందున అందుకు అనుగుణంగా వ్యవహరిస్తారా అన్నది జాగ్రత్తగా గమనించవలసిన విషయమవుతుంది. పోతే, కశ్మీర్‌లో పైన అనుకున్న అర్థంలో పూర్ణ సూర్యోదయం కాగల అవకాశాలు కనుచూపు మేరలోనైతే కన్పించడం లేదు. కాని ఈ అర్ధ సూర్యోదయం కనీసం ఆ స్థాయిలోనైనా మిగులుతుందా లేక అందరూ కలిసి లోగడ వలె క్రమంగా సూర్య గ్రహణం తెప్పించగలరా అన్నది అన్నిటికి మించిన కీలక ప్రశ్న.

# పట్టణీకరణ వెలుగులు-గాయాలు

'చేపలతో చెరువు నిండినట్లు ఈ నగరం మనుషులతో కళకళలాడాలి' అన్నాడట హైదరాబాద్ నగరాన్ని



నిర్మిస్తున్నప్పుడు అప్పటి రాజు. తన కవిత ఇన్ ద బజార్స్ ఆఫ్ హైదరాబాద్‌లో సరోజినీ నాయుడు జీవం తొణికిసలాడే నగర వీధుల్ని అద్భుతంగా వర్ణిస్తుంది. హైదరాబాద్ నగరం చేతులు చాచి ఆహ్వానిస్తుంది కాబట్టే, జీవితాన్ని వెతుక్కుంటూ గత 400 సంవత్సరాలుగా ఎక్కడెక్కడ నుంచో ఇక్కడికి వచ్చి ప్రజలు స్థిరపడ్డారు. ఇప్పుడు హైదరాబాద్ నగరం ప్రపంచంలోనే అత్యున్నతమైన మెట్రో పాలిటిన్ సిటీగా గుర్తించబడింది. బహుళ సంస్కృతులకు, భాషలకు, జీవన విధానాలకు చోటు ఇచ్చిన నగరం కాబట్టే బతుకుతెరువుకి, అవకాశాలకి, నివాసానికి యోగ్యమైనది కాబట్టే, హైదరాబాదు దాని చుట్టుపక్కల గ్రామాలను తనలో కలుపుకుంటూ అనూహ్యరీతిలో విస్తరణతో శరవేగంతో ముందుకు సాగుతూ ఉంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకి అంతర్గతంగా వలస రావడం ఒకటైతే, తమ సొంత రాష్ట్రాలలో ఉపాధి దొరకక తెలంగాణకు, ముఖ్యం గా హైదరాబాద్ నగరానికి వలస రావడం నగర జనాభా పెరుగుదలకు కారణం. అంతేకాదు, ఇక్కడి వాతావణం అనుకూలంగా వుండటంతో వివిధ రకాల పరిశ్రమలకి, సాఫ్ట్‌వేర్ వంటి రంగానికి నగరం కేంద్రం కావడం అన్నది కూడా ఈ పెరుగుదల వున్నా మరో ముఖ్య పరిణామం. హైదరాబాద్ నగరంలో 1.75 లక్షలు, రాష్ట్రం మొత్తం కలిపి 3.35 లక్షల మంది వలసకూలీలు ఉన్నట్లుగా ప్రభుత్వం చెబుతున్నా, అనధికారికంగా ఈ సంఖ్య ఆరు లక్షలకు తక్కువగా ఉండదు. జార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ఇలా ఉత్తరాది రాష్ట్రాల నుంచి వస్తున్న వాళ్ళ సంఖ్య ఇటీవల కాలంలో చాలా ఎక్కువగా ఉంది. చాలా మంది, నగరంలో పని చేస్తూ, మెల్లిగా ఇక్కడే స్థిరపడడం జరుగుతూ వుంది. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న, పది జిల్లాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడివడి, 10 జిల్లాలతో ఒక ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. హైదరాబాదు, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ఆనాటికే, గుర్తింపబడిన ప్రధానమైన పట్టణ ప్రాంతాలుగా ఉన్నాయి.

నిజానికి దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ పట్టణీకరణలో ఎంతో ముందు ఉంది. కుతుబ్‌షాహీల వంశంలోని ఐదవ సుల్తాన్, కులీకుతుబ్ షా 1591 సంవత్సరంలో హైదరాబాద్ నగర నిర్మాణానికి పునాదులు వేశాడు. నగరం ఏర్పడి 400 సంవత్సరాలు గడిచినా అవిచ్ఛిన్నంగా, ఇంతై వటుడింతై అన్నట్లుగా శరవేగంగా అది నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంది. ఆ తరువాత అనేక మంది చేతులు మారి అధికారం చివరికి, అసఫ్‌జాహీలకి దక్కి హైదరాబాద్ రాష్ట్రం వారి పాలనలోకి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం, 1948లో హైదరాబాదు రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. 171 సంవత్సరాల కుతుబ్ షాహీల పాలనలో, సుమారు 224ఏళ్ల అసఫ్‌జాహీల పాలనలోనూ హైదరాబాదు రాష్ట్రం వ్యాపారపరంగా, సాంకేతికపరంగా, నిర్మాణపరంగా ఇతర రాష్ట్రాల కన్నా ఆనాడే ఎంతో అగ్రగామిగా ఉండేది. అద్భుతమైన భవనాలు, నీటిపారుదల, పారిశుద్ధ్య వ్యవస్థలు, విద్య, వైద్య సంస్థలు ఏర్పాట్లతో పాటూ, వందేళ్ళ ముందు చూపుతో నగరానికి అవసరమైనటువంటి రహదారుల నిర్మాణం చేపట్టిన వాళ్ళు అప్పటి పాలకులు. నైజాం కాలం నాటికే నగరం ఒక మెట్రోపాలిటన్ సిటీ. ఇండో పర్షియన్, ఇండో ఇస్లామిక్ నిర్మాణ శైలులే కాక సాహిత్యం, బహుళ సంస్కృతి, భాషలకు నగరం నిలయంగా ఉండింది. పర్షియన్, తెలుగు, ఉర్దూ తదితర భాషలు మాట్లాడే ప్రజలు, వివిధ సంస్కృతులు ఆచరించే ప్రజలు, దేశం నలుమూలల నుంచి వచ్చి నగరంలో స్థిరపడ్డారు. ఆనాటికే నగరంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పడ్డాయి. 1869 నాటికే సర్ సాలార్‌జంగ్ - 1, మున్సిపల్ అండ్ రోడ్ మెయింటెనెన్స్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించబడ్డాడు. అప్పటికి హైదరాబాద్ 55 చదరపు కిలోమీటర్లు, 3.5 లక్షల జనాభాతో ఉండేది. దేశంలోని పట్టణ జనాభా జాతీయ సగటు మొత్తం జనాభాలో 31.16 శాతం ఉండగా, తెలంగాణలో 46.8 శాతంగా నమోదైనదని నీతిఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది. 2025 నాటికి తెలంగాణ పట్టణ జనాభా 50 శాతానికి చేరుకునే అవకాశం ఉందని అంటున్నారు. పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్న విద్య, ఉపాధి అవకాశాలు, జీవన స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు ప్రజలు, యువత నగరాల వైపుకి ఆకర్షించబడడానికి కారణం అవుతున్నాయి. గత ఆరేళ్ళుగా జీవన నాణ్యత సూచికలో భారత దేశంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ గుర్తింపు పొందింది. అంతేకాదు, కొనుగోలు శక్తి, భద్రత, ఆరోగ్య సంరక్షణ, జీవనవ్యయం సూచికలలో, ఆస్తి ధర నుండి ఆదాయ నిష్పత్తి సూచిక, ట్రాఫిక్ ప్రయాణ సమయం, వాతావరణ సూచికలో వరుసగా హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. నాణ్యత, ఆర్థిక పోటీతత్వాన్ని సాధించడానికి ప్రపంచంలోని 30 ప్రధాన నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. ప్రపంచంలోనే మొత్తం జనాభాలో సగభాగం మంది 2030 సంవత్సరానికల్లా నగరాల్లోనే స్థిర నివాసాన్ని ఏర్పరచుకోనున్నారు అని ఐక్యరాజ్యసమితి చెబుతూ ఉంది. నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి అంచనాల ప్రకారం 1.8 కోట్ల ప్రజలు 2023 నాటికి పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

## 2036 నాటికి 2.3 కోట్ల మంది అంటే 57.3% పట్టణాల్లో నివసించబోనున్నారు.

జాతీయస్థాయిలో కూడా పట్టణాలలో నివసించబోయే వారి సంఖ్య 2023లో 35.1% ఉండగా, ఇది 2036 నాటికి 39.1 శాతానికి పెరగనుంది. 1917 సంవత్సరంలో అర్బన్ ప్రాంతాల్లో సుమారు 13 శాతం మంది ప్రజలు జీవిస్తూ ఉంటే, అది 1950 నాటికి 29 శాతానికి పెరిగింది. ఇప్పుడు 50 శాతానికి పెరిగింది. ఈ నగరీకరణలో భాగంగా కొత్త, కొత్త పేర్లను పట్టణాలకు, నగరాలకు పెడుతున్నారు. సస్టైనబుల్ సిటీస్, స్మార్ట్ సిటీస్, ఎకోసిటీస్, నాలెడ్జ్ సిటీస్, లో కార్బన్ సిటీస్, మెగా సిటీస్ ఇలా ఆయా పేర్లను వాటి ప్రత్యేకతలను బట్టి పెట్టే ప్రయత్నం జరుగుతుంది. ఒకప్పటి హైదరాబాద్ టోపోగ్రాఫీ పూర్తిగా మారిపోయింది ఇప్పుడు. 250 కోట్ల సంవత్సరాల క్రితం రూపొందిన, దక్కన్ పీఠభూమికే తలమానికం అయిన రాతికొండల సంపద నగర విస్తరణలో, క్వారేలుగా తవ్విపోసి సర్వనాశనం చేశారు. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలలో 140కి పైగా చిన్న, పెద్ద చెరువులు, కుంటలు వున్నాయి. అడ్డగోలుగా సాగుతున్న నగరీకరణలో ఇష్టం వచ్చినట్లు, చెరువులను, వాటి కాచ్ మెంట్ ఏరియాలను జంకుగొంకు లేకుండా కబ్జాలు చేసి, భవన నిర్మాణాలను చేపట్టిన కారణంగా, నీటి పరీవాహక ప్రాంతాలను అడ్డుకుంటూ రోడ్డు నిర్మించడం వలన, కోటికి పైగా చేరుకున్న నగర జనాభా అవసరాలకు తగిన డైనేజీ, వర్షపు నీటిపారుదల, తదితర మౌలిక సదుపాయాల వ్యవస్థల ఏర్పాటులో వైఫల్యాలు వంటి అంశాలు, వాటి కారణంగా నగరంలో చిన్న వర్షం కురిసినా రోడ్లు, ఇళ్ళు జలమయం అవుతున్న పరిస్థితి వుంది. నగరం చుట్టూ ఉన్న పరిశ్రమల కాలుష్యం నీటి వనరులను, వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. ఈ రకపు దురాక్రమణలకు పాల్పడిన రాజకీయ నాయకులను, సమాజంలో ప్రముఖులుగా చలామణి అవుతున్న ధనవంతులను, అలాగే అన్ని నియమ నిబంధనలనూ తుంగలోకి తొక్కి వారికి అనుమతులను ఇచ్చిన ప్రభుత్వ అధికారులను నిజంగా, పూర్తిస్థాయిలో శిక్షించగలిగిన చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుందా హైడ్రా, నగర దురాక్రమణదారుల అనకొండల తోక చివరి కొస కనీసం అంగుళం అన్నా కత్తిరించక ముందే గగ్గోలు పెద్ద ఎత్తున మొదలైంది. హైదరాబాద్ నగరంలో నోటిఫేడ్ మురికివాడలు 775 వున్నాయి. ప్రతి వంద మంది హైద్రాబాదీయులలో 23 మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తూ ఈ బస్తీలలో వుంటున్నారు. వీటిల్లో నివసించే పట్టణ పేదలు అత్యంత దారుణమైన ఆర్థిక, సామాజిక పరిస్థితుల మధ్య, మౌలిక వసతులేమీ లేకుండా జీవిస్తున్నారు. నగరాన్ని నందనవనం చేయడంలో సంపన్నులకు వివిధ రకాల సేవలను అందించడంలోనే వీరి బతుకు తెల్లారుతున్నది. మూసీ సుందరీకరణ, ప్రక్షాళణ పేరిట గతంలోనూ, ఇప్పుడూ కూడా ఆ ప్రాంతంలో మరో దారి లేక బతుకుతున్న పేదల ఆవాసాలను కూల్చివేసే ప్రయత్నాలు నిరంతరం సాగాయి. ఇప్పుడు కూడా సమాజపు అంచులలో జీవించే, ఎలాంటి బలమూ లేని ఈ పేదలే హైడ్రా కత్తివేటుకు సులభంగా బలి కానున్నారు. వీరికి ప్రత్యామ్నాయాలు చూపకుండా ఇళ్ళ నుండి వెళ్ళగొట్టే చర్య క్షంతవ్యం ఎంత మాత్రం కాదు.

## హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 2.1 లక్షల అప్లికేషన్లు భవన నిర్మాణాల కోసం అనుమతించబడ్డాయి.

ఇంకా అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. దీని చుట్టూ అనేక రకాల ఆర్థిక కార్యకలాపాలు కూడా జరుగుతూ ఉంటాయి. పట్టణీకరణ అనేక రకాల ఉపాధులకు, ఆర్థిక కార్యకలాపాలకు పట్టణీకరణ దోహదపడుతుంది కూడా. నగరం చుట్టూ వంద కిలోమీటర్ల పరిధిలో కొత్త నగరపు ఏర్పాటుకై ఇప్పుడు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. పట్టణీకరణ గతం నుండీ వుండి నటువంటి ఆర్థిక తారతమ్యాలను మరింత దుర్మార్గంగా పెంచుతూ వుంది. ఒకప్పుడు జంట నగరాలూ అనే వాళ్ళం. అది భౌగోళికమైనది. ఇప్పుడు వెలుగు ధగధగలతో మెరిసిపోతున్న మహానగరం ఒకటైతే, ఆ నగర సంపదల, వెలుగుల సృష్టికర్తలు నివసించే దీపపు నీడల కింద మరో నగరం. హైదరాబాద్ నగరపు ఆత్మను పట్టుకున్న మన అద్భుత కవి మఖ్దూమ్ మోహినుద్దీన్ ఏ షహర్ అప్నా అజబ్ షహర్ హై కే, రాతో మేం సడక్ పే చలేతో సర్గోషియాం సీ కర్తా హై, ఓ లాకే జక్మ్ దిఖాతా హై అంటాడు. హృదయం ఉన్న మానవులుగా ఆ గాయాలను కూడా మనం చూడగలగాలి.

# కోట్ల పేదలకు రేషన్ పరేషాన్

ఆహార భద్రతలో భాగంగా దేశవ్యాప్తంగా ఉచితంగా బియ్యం/ ఆహార ధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై)తో పాటు సంబంధిత పథకాలను కేంద్రం 2028 డిసెంబర్ వరకు పొడిగించింది. ఈ మేరకు తాజాగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించారు. ఈ నిర్ణయం ఎంతో ఆశలు కలిగిస్తోంది. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలిస్తే దేశంలోని రేషన్ కార్డులేని పేదలు దాదాపు 8 కోట్ల మంది ఉన్నారు. గత కొన్నేళ్లుగా వీరికి రేషన్ కార్డులు లేక ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఎలాంటి



ఆహార ధాన్యాలు సరఫరా కావడం లేదు. ఈ నేపథ్యంలో ఈనెల (అక్టోబర్)4న దాఖలైన వ్యాజ్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అంతేకాదు రేషన్ కార్డుల జారీకి చివరి అవకాశంగా నవంబర్ 19వ తేదీ వరకు సమయం ఇస్తున్నామని గడవు విధించడం గమనార్హం. దీన్ని బట్టి పేదలకు రేషన్ సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎంతవరకు శ్రద్ధ వహిస్తోందో తేటతెల్లమవుతోంది. గత ఆగస్టులో జరిగిన వ్యవసాయ ఆర్థిక వేత్తల జాతీయ సదస్సులో ప్రధాని మోడీ దేశంలో అవసరానికి మించి ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని గొప్పగా ప్రకటించా రు. మరి అలాంటప్పుడు 8 కోట్ల మందికి ఎందుకు రేషన్ సరఫరా చేసే చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచ ఆకలి సూచికలో భారత్ స్థానం రానురానూ దిగజారుతోందన్న వాస్తవం సర్వేల ద్వారా బయటపడుతోంది. 2016లో 97వ స్థానంలో ఉన్న భారత్, 2023లో 111వ స్థానానికి (మొత్తం దేశాలు 125) పడిపోయింది. 2021లో నిర్వహించిన ఓ సర్వేలో దేశంలో 74.1% మందికి ఆరోగ్యకరమైన ఆహారం లభించడం లేదని తేలింది. ఈ పరిస్థితుల్లో ఆహారధాన్యాల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రకటించుకోవడంలో ప్రయోజనం ఏముందో అర్థం కావడం లేదు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రచార సభల్లో ప్రధాని మోడీ తమ ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ అందిస్తున్నట్టు పదేపదే ప్రకటించారు. కానీ వాస్తవాలు దీనికి భిన్నంగా ఉన్నాయి. దేశంలోని 8 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డులు లేవని గత సంవత్సరం ఆగస్టులో సుప్రీం కోర్టుకు కేంద్రం విన్నవించింది. దీన్ని బట్టి పిఎంజికెఎవై పథకంలో ఈ ఎనిమిది కోట్ల మంది లేరని, వారికి రేషన్ అందడం లేదని స్పష్టమవుతోంది. 2013వ సంవత్సరపు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద దేశ జనాభాలో మూడింట రెండొంతుల (67%) మందికి ప్రయోజనం చేకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామీణ జనాభాలో 75% మందికి, పట్టణ జనాభాలో 50% మందికి సబ్సిడీపై ఆహార ధాన్యాలు సరఫరా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కానీ ఈ మేరకు చర్యలు మాత్రం కనిపించడం లేదు. 2020లో కొవిడ్ మహమ్మారి విజృంభించిన గడ్డు పరిస్థితిలో పిఎంజికెఎవై పథకం కింద అదనంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ లబ్ధిదారులకు అందజేశారు. అయితే 2023 జనవరి నుంచి ఉచిత పంపిణీ ఆగిపోయింది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఒక్కో వ్యక్తికి గతంలో సబ్సిడీ రేటుపై ఇచ్చే ఐదు కిలోలనే ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నారు. ఈ పథకాన్ని సవరించి ఈ ఏడాది జనవరి నుంచి మరో ఐదు సంవత్సరాలు పొడిగించారు. అయితే 2011లో సేకరించిన జనాభా లెక్కల ఆధారం గానే ప్రస్తుత ప్రజాపంపిణీ వ్యవస్థ కోటా నిర్ణయమవుతోంది. ఫలితంగా అనేక మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా పొందలేకపోతున్నారు. 2011నాటి జనాభా లెక్కలబట్టి కాకుండా ప్రస్తుత జనాభాను గణించి ఆ మేరకు రేషన్ కోటా పెంచాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి ఆదేశించింది. అయినా నిమ్మకునీరెత్తినట్టు కేంద్రంలో ఎలాంటి కదలికలు కనిపించడం లేదు. గత జులైలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరిని సుప్రీంకోర్టు తూర్పారబట్టింది. ఉదాహరణకు కర్ణాటకలో 1.45 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తుంటే ఇప్పటి వరకు కేవలం 13,945 కార్డులు మాత్రమే జారీ కావడం గమనార్హం. ఇదిలా ఉండగా రేషన్ కార్డులు పొందాలంటే అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రేషన్ కార్డులున్న 81 కోట్ల మంది ఈకెవైసి ద్వారా బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేయించుకోవాలని ప్రభుత్వం ఇటీవలనే ఆదేశాలు జారీ చేసింది. 99.8% రేషన్ కార్డులు ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానమైనప్పుడు ఈ కెవైసి అవసరం ఏముంటుంది అన్నదే ప్రశ్న. ఈ కెవైసిని పూర్తి చేయకపోతే రేషన్ కార్డులు రద్దవుతాయని చౌక డిపోల నుంచి లబ్ధిదారులకు హెచ్చరికలు అందుతున్నాయి. ఒకవైపు జనాభా గణనను వాయిదా వేయడమే కాకుండా సుప్రీం కోర్టు తీవ్రంగా హెచ్చరించినా కోట్ల మంది పేదలకు రేషన్ అందించడానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనతకు ప్రత్యక్ష నిదర్శనం.